RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 06 ఫిబ్రవరి 2026 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:208

# బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధం

## ఏపీలో అధికారం కోల్పోతామని తెలిసినా సోనియా తెలంగాణ ఇచ్చారని వ్యాఖ్య

## అసెంబ్లీకి రాని కేసీఆర్‌కు వేతనం కట్ చేయవద్దా అని ప్రశ్న

## కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను అరెస్టు చేయాలి: బీజేపీకి రేవంత్ రెడ్డి డిమాండ్








**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:**కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో కేసీఆర్, హరీశ్ రావును, ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో కేటీఆర్‌ను అరెస్టు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలది ఫెవికాల్ బంధమని విమర్శించారు. బీఆర్ఎస్ అగ్ర నాయకులను అరెస్టు చేసిన తర్వాతనే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నేతలు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, రాష్ట్రంలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని సోనియా గాంధీ కరీంనగర్ గడ్డ నుంచే హామీ ఇచ్చి నెరవేర్చారని అన్నారు. ఏపీలో అధికారం కోల్పోయినా మాట తప్పలేదని అన్నారు. ఏపీ పెట్టుబడిదారులు అడ్డుపడినా ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు.

తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినప్పటికీ ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారని, కానీ ప్రజల ఆకాంక్షలను వారు నెరవేర్చలేకపోయారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అందిస్తుంటే తమపై కొంతమంది విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని ఆ కుటుంబం దాడి చేస్తోందని మండిపడ్డారు.

కేసీఆర్ నెల నెలా వేతనం తీసుకుంటున్నారు కానీ సభకు మాత్రం రావడం లేదని, ఒక్కరోజు కూడా అసెంబ్లీకి రాని ఆయనకు వేతనం కట్ చేయవద్దా అని ప్రశ్నించారు. లోక్ సభ ఎన్నికల్లో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను బీఆర్ఎస్ గెలిపించిందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల కోసం బీజేపీ జాతీయ అధ్యక్షుడిని తీసుకువచ్చిందని, కానీ కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను అరెస్టు చేశాకే వారు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. రెండేళ్లు మీరేం చేశారని బీజేపీ ప్రశ్నిస్తోందని, కానీ పదేళ్లు వారేం చేశారో చెప్పడం లేదని చురక అంటించారు. మోదీ, అమిత్ షా ఎవరిని తీసుకొచ్చినా మున్సిపల్ ఎన్నికల్లో ఒక్క సీటు బీజేపీ గెలవదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ఎందుకు గుర్తించడం లేదని ప్రశ్నించారు.

అలాంటప్పుడు బీజేపీ జాతీయ అధ్యక్షుడు తెలంగాణకు ఎందుకోసం వచ్చినట్లని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో సీబీఐ విచారణ చేయించాలని అసెంబ్లీ తీర్మానం చేసి పంపిస్తే కేంద్రం స్పందించలేదని మండిపడ్డారు. ఫార్ములా ఈ రేసు కేసులో చర్యలు తీసుకోవాలని కోరినా స్పందించడం లేదని ఆరోపించారు. మెట్రో రైలు మంజూరు చేయలేదని, మూసీ ప్రక్షాళనకు నిధులు ఇవ్వలేదని అన్నారు. కాళేశ్వరం బీఆర్ఎస్‌కు ఏటీఎంలా మారిందని మోదీ, అమిత్ షా కూడా అన్నారని గుర్తి చేశారు.

తాము అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. వెయ్యి బస్సులకు ఆడబిడ్డలను యజమానులుగా చేశామని, రెండేళ్లలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని వెల్లడించారు. రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు. కానీ బీఆర్ఎస్ హయాంలో ఆడబిడ్డల చీరల్లో కూడా కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు.

# సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాద్యత నాది

## ఉమ్మడి ఖమ్మం లో 7 మున్సిపాలిటీలు, 1 కార్పోరేషన్ అన్నింటిలో మూడురంగుల జెండా ఎగురవేస్తాం మంత్రి పొంగులేటీ



**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గోన్న మంత్రి పొంగులేటీ శ్రీనివాస్‌రెడ్డి

నాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యర్థులను చిత్తు చేసి రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్ని మార్చింది..నేడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజల ఆశీస్సులతో అదే రిపీట్ అవడం ఖాయం..

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రుల అండ ఉన్నది. ఉమ్మడి ఖమ్మం లో 7 మున్సిపాలిటీలు, 1 కార్పోరేషన్ అన్నింటిలో మూడురంగుల జెండా ఎగురవేస్తాం.

గురువారంనాడు సత్తుపల్లి మున్సిపాలిటీ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు , మున్సిపల్ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నేతలు, మిత్రపక్షపార్టీల నాయుకులతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించిన బైక్ ర్యాలీ, రోడ్ షో లో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.

సత్తుపల్లి నియోజకవర్గానికి కావాల్సిన అభివృద్ధిని చేసి చూపే బాధ్యత నాదని సత్తుపల్లి పట్టణ ప్రజలకు హామీ ఇస్తున్న అని మంత్రి పొంగులేటీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

నిధులకు కొదువ లేదు.. అభివృద్ధికి అడ్డులేదు.. సత్తుపల్లి ప్రజలు చేయాల్సింది ఒక్కటే..ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మీ దీవెనలతో సత్తుపల్లిలో 23 వార్డులకు 23 మంది కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం, సత్తుపల్లి మున్సిపాలిటీని కాంగ్రెస్ పరం చేయడం.

సత్తుపల్లి సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ప్రధాన సమస్యలుగా ఉన్నవాటిని రాబోయే కొద్ది రోజుల్లోనే పరిష్కరిస్తాం. ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు నిరుపయోగంగా ఉన్న పాత బేతిపల్లి కేనల్ భూమిలో ఇండ్లు కట్టిస్తాం, పురాతనంగా ఏర్పడినా కూడా దశాబ్ద కాలంగా సత్తుపల్లిలో మౌళిక వసతులు లేక ఇబ్బంది ఉంది. దాని నుండి విముక్తి కోసం ఇప్పటికే ఈ పట్టణానికి రూ. 15 కోట్లు మంజూరు చేయడం జరిగింది. త్వరలో మరో 25 కోట్లతో అన్ని మౌలికవసతుల సమస్యలను తీర్చుకుందాం. మైన్ పక్కన గల కాలనీలలో బొగ్గు కోసం బాంబుల పేల్చితే కుటుంబాలు ఇబ్బంది పడుతున్నారు వారికి కూడ తగిన న్యాయం చేద్దాం.

ప్రతిపక్షనాయలకులకు నా సలహా..పగటి కలలు కనండి వాటి ఉహల్లోనే మీ రాజకీయ జీవితం ముగింపు చేసుకొండి..రాష్ట్ర ప్రజలు మిమ్మల్ని, మీ పార్టీని ఆదరించే రోజులు పోయినయి.

ఏహోదా ఉన్నదని మీకు ఓటు వేస్తే అభివృద్ధి చేస్తారు..ఏ పనిచేయాలన్న అధికార ప్రభుత్వ నాయకులతోనే సాధ్యం.

సత్తుపల్లి ప్రజలు విజ్ఞులైనవారు..ప్రత్యర్థుల మాటలు నమ్మకుండా మీరు వేసే ఓటు బూడిదలో పోసిన పన్నీరులా కాకుండా, ఒక్క ఓటు కూడ అన్నం మెతుకుల వలె కింద పడకుండా పక్కాగా చేతి గుర్తుమీద వేయాలని సత్తుపల్లి ప్రజలను కోరడం జరిగింది.

## నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధి పై గాంధీ చౌక్ వేదికగా చర్చకు సిద్ధమా? మహేష్ కుమార్ గౌడ్



మేము రెండేళ్ల పాలనలో జిల్లాకు తెచ్చిన అభివృద్ధిని వివరిస్తాం

ఎంపీగా అరవింద్ జిల్లాకు తెచ్చిన అభివృద్ధి ఫలాలు ఏంటి?

పార్లమెంట్ లో పరిధిలో జరిగిన అభివృధి ఏంటని బీజేపీ నేతలను సూటిగా అడుగుతున్నా?కులాలు మతం పేరిట చిచ్చు పెట్టడం సబబు కాదు

అభివ్రుది పేరు చెప్పి ఓట్లు అడిగే దమ్ములేదు

ముద్ర స్కీమ్ నత్త నడకన సాగుతోంది ఖేలో ఇండియా లో ఒక్క స్కీమ్ అయినా తీసుకొచ్చారా?

ప్రజాబలం

06 ఫిబ్రవరి 2026 శుక్రవారం

# మాదక ద్రవ్యాల ప్రభావం వల్ల నాశనం అవుతున్న యువత భవిష్యత్తు

## మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సులో విజయ మోహన్ రావు




ఏలూరు ఫిబ్రవరి 5 నేటి బాలలే రేపటి పౌరులని, సమాజాన్ని సక్రమంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత బాల బాలికలదేనని ఇంటర్నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ డి.జి.సి.ఇ.ఓ. ఒ చైర్మన్ డాక్టర్ సి.హెచ్. విజయ మోహన్ రావు పేర్కొన్నారు.గురువారం ఏలూరు జిల్లా, కుక్కునూరు మండలం, నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఏలూరు జిల్లా ఆధ్వర్యంలో కుకునూరు మండలంలోని ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాల, చీరవల్లి జెడ్పీ హై స్కూల్, రాజీవ్ నగర్ జెడ్పీ హై స్కూల్‌లలో "సే నో టు డ్రగ్స్ -- సే నో టు కరప్షన్" అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయ మోహన్ రావు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల ప్రభావం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందని, చిన్న వయసు నుంచే విద్యార్థులకు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలకు జిల్లాలోని అన్ని ప్రాంతాల ప్రజలు, విద్యావంతులు, యువకులు మరియు సంబంధిత శాఖల అధికారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఏలూరు జిల్లా అధ్యక్షుడు వసంత కుమార్ మాట్లాడుతూ, బాల్యం నుంచే విద్యార్థులు డ్రగ్స్ మరియు అవినీతిపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఏలూరు జిల్లా జనరల్ సెక్రటరీ సుధాకర్ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు అలవాటు పడితే కలిగే దుష్ప్రభావాలు, ఆరోగ్య సమస్యలు మరియు సామాజిక నష్టాల గురించి విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కోఆర్డినేటర్ బయ్యని నాగేశ్వరరావు, జిల్లా చీఫ్ అడ్వైజర్ మంత్రి గోపాలకృష్ణ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బుడుగుల తరుణ్, మునగాల సాయి, కీసరి సాంబశివరావు, రాజీవ్ నగర్ జెడ్పీ హై స్కూల్ హెడ్‌మాస్టర్, కుకునూరు బాలికల ఆశ్రమ పాఠశాల హెడ్మాస్టర్ మంగమ్మ, చీరవల్లి హై స్కూల్ హెడ్మాస్టర్ రాధతో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నరవాణె రణం...

భారత పార్లమెంటులో ఫిబ్రవరి 2న రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల చర్చ జరిగింది. ఇందులో విపక్ష నేత రాహుల్ గాంధీ అసలు అంశంపై మాట్లాడకుండా మాజీ ఆర్మీ చీఫ్ నరవాణె ఆత్మకథలోని అంశాలు ప్రస్తావించారు. 2020 గల్వాన్ ఘటన సమయంలో చైనా దూసుకువచ్చినప్పుడు ప్రభుత్వం ధైర్యం చేయలేదని, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భయపడ్డారని పేర్కొన్నారు. అయితే ఈ పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదు.రక్షణ శాఖలో పనిచేసిన అధికారులు రాసే పుస్తకాలు ప్రచురణకు ముందు రక్షణ మంత్రిత్వ శాఖ అనుమతి తప్పనిసరి. ఈ పుస్తకానికి అనుమతి ఇవ్వలేదు. కొన్ని అంశాలు మాత్రమే పత్రికల్లో ప్రచురితమయ్యాయి. పార్లమెంటు నియమాల ప్రకారం నిరాధార అంశాలు, పుస్తకాలు, పత్రికా కథనాలు ఆధారంగా మాట్లాడకూడదు. నరవాణె వాస్తవానికి ప్రభుత్వం సరైన చర్యలే తీసుకుందని పేర్కొన్నారు.ఆసియాలో భారత్?చైనా సంబంధాలు మెరుగుపడితే అమెరికాకు ఇబ్బంది. రాహుల్ ప్రసంగం దీన్ని ఆపే ప్రయత్నంగా కనిపిస్తోంది. అమెరికా సందర్శనల్లో చైనా విషయాలు ప్రస్తావించడం, వాణిజ్య ఒప్పందాల హడావుడి ఈ భావనకు బలం చేకూరుస్తున్నాయి. పార్లమెంటు వేదికను ఉపయోగించి దౌత్య సంబంధాలను దెబ్బతీయాలనే ఉద్దేశం ఉందా అన్న చర్చ ఊపందుకుంది. చైనాతో సరిహద్దు సమస్య విషయంలో మోదీ సర్కారు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించిందని భారత మాజీ సైన్యాధిపతి ఎంఎం నరవణెతెలిపారు. నిర్ణయాలన్నీ కేంద్రీకృతంగా ఉండేవని చెప్పారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లోనూ యుద్ధం వైపు మొగ్గు చూపలేదని వెల్లడించారు. సరిహద్దుల్లో తలెత్తిన ఉద్రిక్తతలను రాజకీయ ఆదేశాలు లేకుండా సైన్యమే సొంత నిర్ణయాలతో పరిష్కరించుకోవాలన్నట్లుగా ప్రభుత్వ విధానం ఉండేదన్నారు. సైన్యం కూడా చైనా దురాక్రమణలను సమర్థంగా నిలువరించిందని, అయితే, చాలా వివాదాలు పరిష్కారం కాకుండానే మిగిలిపోయాయని చెప్పారు. చైనాతో సరిహద్దు పరిణామాల మీద దేశ ప్రజలకు పూర్తి అవగాహన కలిగించకుండా ప్రభుత్వం పరిమితులు విధించిందని అభిప్రాయపడ్డారు. చైనా విషయంలో కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చినపుడు రాజకీయ నాయకత్వం సైనికపరంగా కానీ, దౌత్యపరంగా కానీ మార్గదర్శనం చేయలేదని చెప్పారు. 2020 ఆగస్టు 31న చైనా ట్యాంకులు భారత భూభాగంలోకి ప్రవేశించినపుడు కూడా ఏది మంచిదైతే అదే చేయండంటూ నిర్ణయాన్ని తమకే వదిలేశారన్నారు. మొత్తం మీద చైనాను నిలువరించామే కానీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించలేదని చెప్పారు. నిర్ణయాలు తీసుకొని అమలు చేయాల్సిన బాధ్యతతో పాటు జవాబుదారీతనాన్ని కూడా సైన్యం మీదే పెట్టారని తెలిపారు. అయితే, "మోదీ క్రమశిక్షణ కలిగిన వ్యక్తి. ఫోర్సె?సను చాలా గౌరవంగా చూసేవారు. ఏం చెప్పినా శ్రద్ధగా వినేవారు" అని నరవణే పేర్కొన్నారు. 2019 డిసెంబరు 31 నుంచి 2022 ఏప్రిల్ 30 వరకు భారత సైన్యాధిపతిగా పనిచేసిన నరవణే జనరల్‌గా తన ప్రయాణాన్ని "ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ" పేరుతో పుస్తకం రాశారు. ఆ పుస్తకాన్ని ప్రచురించేందుకు భారత ప్రభుత్వం అనుమతించలేదు. ఈ నేపథ్యంలో ఆయన పుస్తకంలోని అంశాలను ప్రస్తావిస్తూ కారవాన్ మ్యాగజీన్ 40 పేజీల సుదీర్ఘ వ్యాసాన్ని ప్రచురించింది. చైనా విధానాన్ని రాజకీయ నాయకత్వం కేంద్రీకృతం చేసింది. ప్రధాని కార్యాలయం, భద్రతా సలహాదారు కార్యాలయం చేతుల్లో ఉంటుంది. సైన్యం పదేపదే స్పష్టత కోరాల్సిన పరిస్థితి. నిజానికి ఒకడుగు ముందుకు వేస్తే యుద్ధం అనే పరిస్థితి ఉంటుంది. కానీ, ఏం చేయాలో చెప్పరు. 2020 ఆగస్టు 31 పరిస్థితే ఇందుకు ఉదాహరణ. తూర్పు లద్దాఖ్‌లోని రెచిన్ లా వద్ద నాలుగు చైనా ట్యాంకులు భారత భూభాగంలోకి ప్రవేశించాయి. అప్పటికే అదే లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో రెండున్నర నెలల ముందు చైనా చొరబాట్లను నియంత్రించే క్రమంలో తెలంగాణకు చెందిన కర్నల్ సంతో?షబాబు సహా 20 మంది భారతీయ సైనికులు వీరమరణం పొందారు. అలాంటి పరిస్థితుల్లో రెచిన్‌లా వద్ద భారత ఫార్వర్డ్ పొజిషన్ల వద్దకు చైనా ట్యాంకులు వచ్చేశాయి. ఎదురుదాడి చేయాలా? నియంత్రణ పాటించాలా? 'వాట్ ఆర్ మై ఆర్డర్స్' అని రాజకీయ నాయకత్వాన్ని అడిగాం. ఏది సరైన నిర్ణయమని భావిస్తారో అదే చేయండి అంటూ ప్రధాని నుంచి కింది వారి ద్వారా ఆదేశాలు వచ్చాయి. ఎదురు దాడికి దిగితే యుద్ధంలోకి వెళ్లే అవకాశాలే ఎక్కువ. అది సైన్యం మాత్రమే తీసుకోవాల్సిన నిర్ణయం కాదు. దాంతో మళ్లీ అడిగాం. నిర్ణయం ప్రకటించేందుకు రాజకీయ నాయకత్వం సిద్ధం లేదని సందేశం వచ్చింది. యుద్ధాలను సంబంధించిన నిర్ణయాలను సైన్యానికి వదిలేయకూడదు. దౌత్యం, ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ పొత్తులను ప్రభావితం చేసే అంశాల్లో సైన్యాధిపతి నిర్ణయం తీసుకోలేడు. అయితే, నియంత్రణ పాటిస్తూ సైన్యాన్ని మోహరించాం. చివరకు చైనా సైన్యం సంప్రదింపులకు వచ్చింది.లద్దాఖ్‌లో 2020లో చైనా పథకం ప్రకారం ఆక్రమణలకు పాల్పడింది. గల్వాన్‌లోనే కాదు. పలుచోట్ల ఆక్రమణలు జరిగాయి. కొన్ని భారత్ ఆలస్యంగా గ్రహించింది. ఒత్తిడిలో స్పందించాల్సిన పరిస్థితి. సరిహద్దు వెంట పలుచోట్ల ఇరు సైన్యాలు తలపడాల్సి వచ్చింది. గల్వాన్ ఒక్కటే కాదు. చర్చల ద్వారా కొన్నిచోట్ల వెనక్కి తగ్గారు కొన్నిచోట్ల బఫర్ జోన్లు ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల పెట్రోలింగ్ మీద నియంత్రణలు పాటించాలని నిర్ణయించారు. అయినా కొన్ని చోట్ల పరిష్కారం కాలేదు. గల్వాన్ దాడి పథకం ప్రకారం జరిగింది. చైనా సైన్యం భారత సైనికులను బంధించి కొట్టింది. భారత్ తీవ్రంగా ప్రతిఘటించి చైనాకు తీవ్ర నష్టం చేయడంతో హఠాత్తుగా స్టేటస్ కో నాటకం ఆడింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు జీవితకాలంలో మరచిపోలేని పాఠం అందించాం. అయితే, గల్వాన్ మరణాలు ఒకేసారి జరగలేదు. గాయాలతో, మంచు ప్రభావంతో చనిపోయారు. మరికొంత మందిని బంధించి హింసించి వదిలేశారు. ఈ సంఘటనకు సంబంధించి ప్రభుత్వం పార్లమెంటుకు కానీ, ప్రజలకు కానీ పూర్తి సమాచారం ఇవ్వలేదు. మన సైనికులు ఎలా చనిపోయారో, ఈ సంఘటన తర్వాత అక్కడ భూభాగం మోహరింపులో ఎలాంటి మార్పులు జరిగాయో సమాచారం అందించలేదు.చైనాతో చర్చల విధానంలో రాజకీయ స్థాయిలో లోపాలున్నాయి. మొదట్లో రాతపూర్వకమైన రికార్డులకు అనుమతించలేదు. కోర్ కమాండర్ స్థాయి చర్చల్లో మినిట్స్ లేవు. నిర్ణయాలను ఆమోదించడం లేదు. ప్రతీదీ రికార్డు రూపంలో ఉండాలన్న సైన్యం ప్రయత్నం అమలు చేయడం విదేశాంగ శాఖ వ్యతిరేకత వల్ల ఆలస్యమైంది. ప్రభుత్వ సౌలభ్యం కోసం వాస్తవాధీన ప్రాంతాల విషయంలో కూడా చెరో పాయింట్‌ను ప్రస్తావించేందుకు, మధ్యలో బఫర్ జోన్లు ఉంచేందుకు అంగీకరించారు. ఇది సైన్యానికి ఇబ్బందికరం. అగ్నిపథ్‌పైన కూడా త్రివిధ దళాల అధిపతులతో అర్థవంతమైన సంప్రదింపులు జరగలేదు.

# మున్సిపల్ ఎన్నికల్లో సర్వేలన్ని కాంగ్రెస్ కె అనుకూలం.:

## ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**జనగామ/ చేర్యాల:** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జనగామ,చేర్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలలో 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం జనగామ జిల్లా డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి , నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి, పీనపాక ఎమ్మెల్యే పాయశీ వెంకటేశ్వర్లు హాజరైయరు.ఈ సంధర్భంగా వారు కార్యకర్తలను ఉద్దేశించి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తాను వ్యక్తిగతంగా నిర్వహించిన సర్వేలో జనగామ, చేర్యాల లో కాంగ్రెస్ కె అనుకూలంగా ఉందన్నారు. గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చి అందరూ సమిష్టిగా కష్టపడి పనిచేస్తే జనగామ, చేర్యాల మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయవచ్చని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణలో సాగుతున్న ప్రజా పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ నాయకత్వంలో వరుస ఓటములు ఎదురవుతున్న సోషల్ మీడియా ద్వారా అవాస్తవలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఆ పార్టీ సోషల్ మీడియాను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ సోషల్ మీడియాను బలోపేతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ద్వారా ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం తో లబ్ది చేకూరుతుందని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిక్కెట్లు దక్కని నేతలు అసంతృప్తి కి గురికాకుండా పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఆ నాయకులకు అభివృద్ధి పనులలో భాగస్వామ్యం చేయడంతో పాటు పార్టీ పదవులలో పెద్దపీట వేసి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. కొందరు నాయకులు పనిగట్టుకుని కాంగ్రెస్ లో వర్గాలు ఉన్నాయని కార్యకర్తలను అయోమయానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు, కానీ కాంగ్రెస్ లో వర్గాలు లేవని ఉన్నది ఒక్కటి కాంగ్రెస్ పార్టీ వర్గమేనని స్పష్టం చేశారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేసి చేర్యాల మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కష్టపడ్డ కార్యకర్తలకు మంచి రోజులు రాబోతున్నాయని పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.టిక్కెట్ దక్కని నాయకులు నిరుత్సాహపడకుండా పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని గౌరవించి వారి గెలుపు కోసం పని చేయాలని కోరారు. టిక్కెట్లు రాని నాయకులకు పార్టీ పదవులలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కొనసాగించాలి..

## -డిసిసి అధ్యక్షులు మోతా రోహిత్ ముదిరాజ్..













**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కేంద్ర ప్రభుత్వం కొనసాగించాలని ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు మోత రోహిత్ ముదిరాజ్ అన్నారు. గురువారం గోషామహల్ నియోజకవర్గం లోని పుత్లి బౌలి చౌరస్తా వద్ద గన్ ఫౌండ్రీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రమోహన్ యాదవ్ ఆధ్వర్యంలో మన్రేగా బచ్చావ్ సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షులు మోత రోహిత్ ముదిరాజ్ పాల్గొని మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి పేరు మార్చడమే కాకుండా 40% ఆర్థిక భారం రాష్ట్రాలపై మోపడం తప్పు అని తెలియచేస్తూ , ఈ మార్పులను వెంటనే వాపస్ తీసుకోవాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామీణ ప్రజల ఉపాధి హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చివరి వరకు పోరాటం చేస్తుందని అన్నారు. పేద ప్రజలను ఆదుకునేందుకు సోనియాగాంధీ ఆలోచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం తీసుకువచ్చి మహాత్మా గాంధీ పేరును పెట్టిందన్నారు. బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా పేరు మార్చిందని మండిపడ్డారు. బిజెపికి గుణపాఠం చెప్పాలంటే ప్రజలందరూ ఒకటై పోరాడాలని పిలుపునిచ్చారు. గోషామహల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అవకాశం కల్పిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ కోసం పెద్ద ఎత్తున కష్టపడాలని పిలుపునిచ్చారు. గోషామహల్ నియోజకవర్గం లోని పార్టీ కార్యకర్తలు ఎప్పుడైనా తనను కలవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రమోహన్ యాదవ్, సంతోష్ గుప్తా, రాకేష్ యాదవ్ శ్యాంసింగ్, రాజ్ కుమార్, ఆర్ ఏ వినోద్ కుమార్, రోజీ, విశాల్, సంజయ్ కుమార్ యాదవ్, శ్రీధర్ గౌడ్, బద్రినాథ్, నగేష్, శ్రీను జిత్తు, ఖదీర్, బంద అశోక్, ధనరాజ్, అశోక్, రమేష్ గౌడ్ పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన...

### కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కదిలిన జగ్గారెడ్డి కుటుంబం

### సంగారెడ్డి పట్టణం లో ప్రత్యేక ఆకర్షణ గా జయాచైతన్య రెడ్డి ఇంటింటి ప్రచారంలి

### సంగారెడ్డి లో సభలు, సమావేశాలు, చేరికలు, ఇంటింటి ప్రచారం తో హోరెత్తించిన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సదాశివపేట/** మున్సిపల్ ఎన్నికలకు కొన్ని రోజులే మిగిలి ఉండటం తో సంగారెడ్డి,సదాశివపేట నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రచార వేగాన్ని పెంచింది. జగ్గారెడ్డి కూతురు జయాచైతన్య రెడ్డి, సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలో ఇంటింటి ప్రచారం లో పాల్గొన్నారు. జయాచైతన్య రెడ్డి సంగారెడ్డి పట్టణం లోని 21,19,29,8,27 వ వార్డులలో ప్రచారం నిర్వహించారు. ఇల్లుల్లు తిరుగుతూ, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జయాచైతన్య రెడ్డి అందరినీ ఆకర్షించారు. ప్రచారం సందర్భంగా జయా రెడ్డి కి ప్రజలు తమ సమస్యలను వివరించారు. మీకు జగ్గారెడ్డి ఉన్నారు, ధైర్యంగా ఉండండి అంటూ ప్రజలకు భరోసా కల్పించారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, సంగారెడ్డి పట్టణం అభివృద్ధి లో ముందుకు సాగాలి అంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు,డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణం లోని 24,25,26,05,38 వ వార్డులలో ఇంటిటి ప్రచారం నిర్వహించారు. సంగారెడ్డి మున్సిపాలిటీ లోని 38 వార్డులలో అన్ని చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని, జగ్గారెడ్డి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి పట్టణానికి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి సంగారెడ్డి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు.

**సదాశివపేట లో జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన**

సదాశివపేట లో టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. సదాశివపేట శంభు లింగేశ్వర ఆలయం మొదలుకుని దుర్గమ్మ గుడి , గాంధీ చౌక్ , శాస్త్రి రోడ్ , బస్టాండ్ , సుభాష్ రోడ్ , తిలక్ రోడ్ గుండా పాదయాత్రగా తిరుగుతూ సందడి చేశారు. వ్యాపారులను,ప్రజలను పలకరిస్తూ ముందుకు సాగారు,గాంధీ చౌక్ లో ఒక దుకాణం లో కూర్చుని కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజల తో సమావేశం అయ్యారు. చాయ్ తాగుతూ కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులకు పలు సూచనలు చేశారు. సదాశివపేట పట్టణం లోని 26 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు,అలా గెలిపించుకుంటే సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి నిధులు తీసుకువచ్చి సదాశివపేట పట్టణాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. ఎన్నికల్లో గెలుపే ముఖ్యమని, గెలిచి తనవద్దకు రావాలన్నారు. ఈ పర్యటన లో జగ్గారెడ్డి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రామ్ రెడ్డి, స్థానిక నాయకులు, చిరు, కంది కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేట 20వ వార్డ్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సదాశివపేట/మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 20వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి ఆకుల మంజులకు మద్దతుగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.20వ వార్డులో కాంగ్రెస్ బాకీ కార్డు పంచుతూ ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించారు,కార్యక్రమంలో చింత సాయినాథ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు,ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలు ఎక్కడ అని నిలదీయాలి. ప్రజలారా, కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మి మళ్లీ మోసపోయి గోసపడొద్దుఅని సూచించారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఓటరు సౌకర్య కేంద్రాల ఏర్పాటుకు కలెక్టర్ ఆదేశాలు



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 05:**మున్సిపాలిటీలకు 2026 రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో, మెడ్చల్--మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని సంబంధిత మున్సిపాలిటీలలో ఓటరు సౌకర్య కేంద్రాలు (ఎశీవతీ ఖీఎఅశ్రీఙఅశీఅ జవత్‌తీవం -- ఎఖీజం) ను 07.02.2026 మరియు 08.02.2026 తేదీల్లో ఏర్పాటు చేయనున్నట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లోని ఎల్లంపేట్, అలియాబాద్ మరియు మూడుచింతల పల్లిలో ఓటు హక్కు కలిగి ఉండి ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు మరియు పోలీసు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన సౌకర్య కేంద్రం (ఖీఎఅశ్రీఙఅశీఅ జవత్‌తీవ) ను మున్సిపల్ కార్యాలయంలో 07-02-2026 మరియు 08-02-2026 తేదీలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఏర్పాటు చేయబడి ఉంటుందని వివరించారు.

ఈ కేంద్రాల్లో ఓటర్లకు వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయా లేదా అనే ధృవీకరణ, పోలింగ్ స్టేషన్ వివరాల గుర్తింపు, ఓటర్ స్లిప్లపై మార్గదర్శనం, ఎన్నికల సమాచారంపై అవగాహన కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు మరియు పోలీసు సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ కేంద్రాల్లో ఓటు వేయడానికి అవకాశం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

నిర్దేశిత సమయాల్లో ఓటరు సౌకర్య కేంద్రాలు సక్రమంగా పనిచేయునట్లు చూడాలని, అలాగే ఓటర్లలో అవగాహన కల్పించేందుకు మున్సిపల్ పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్ని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించడమైనదని కలెక్టర్ సూచించారు.

అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, పోటీ చేస్తున్న అభ్యర్థులు పై విషయాలను ఓటర్ల సౌకర్యార్థం విస్తృతంగా ప్రచారం చేయవలసిందిగా తెలియజేయడమైనది.

శనివారం అనగా 07.02.2026 తేదీని ప్రత్యేక సాధారణ సెలవు (రాజూవఎఖుశ్రీ ఝుంఖుశ్రీ ాఖుజవ) గా పరిగణించాలని, ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఓటరు కేంద్రాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్నఅధికారులు, ఉద్యోగులు పోలీసు సిబ్బందికి ఈ సెలవు వర్తింపజేయాలని ఆదేశించడమైనది.

## ముళ్ల ప్రసాద్ కుటుంబానికి మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 5 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ వాస్తవ్యులు ముళ్ళ ప్రసాద్ భార్య విజయలక్ష్మి ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం ముళ్ళ ప్రసాద్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముళ్ళ ప్రసాద్ సోదరులు గోవిందరావు, మాధవరావు, అవినేని శేషయ్య, పూసులూరి సత్యనారాయణ, కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు,



మోరంపూడి ప్రసాద్ రావు, బీకే. ప్రసాద్, కాంపాటి అనంత రామయ్య, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

### విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి
### – రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

తెలంగాణ ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని వక్తలు తీర్మానించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బాలల పరిరక్షణ వేదిక, తల్లుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ విద్య ఎమర్జెన్సీగా గుర్తించండి, రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 20% నిధులు కేటాయించాలి అనే డిమాండ్లతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ప్రొఫెసర్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ దాసోసవన్ తదితరులు హాజరై మాట్లాడారు. సమాజ మార్పుకు ప్రభుత్వ విద్య తప్పనిసరి అని అన్నారు. దశాబ్దాలుగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు పౌరులను తీర్చిదిద్దే విద్యారంగంపై నిర్లక్ష్యం తగదని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ఆరంభంలో అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక వసతులు కల్పించాలి, పూర్వ ప్రాథమిక విద్యను అన్ని పాఠశాలలో ఏర్పాటు చేయాలి, విద్యాహక్కు చట్టం సెక్షన్ 12 (1)(ఇ) ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 20% సీట్లు కేటాయింపు అమలు చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజు నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఏకోపాధ్యాయ పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని సమావేశంలో తీర్మానించారు

## నేను మీ స్థానిక వార్డు బిడ్డను ఆశీర్వదించండి
## 16 వార్డు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థి గుజ్జరి శంకర్.





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సదాశివపేట/ తెలంగాణ రాజ్యాధికార పార్టీ 16వ వార్డు అభ్యర్థి గుజ్జరి శంకర్ పట్టణంలోని 16వ వార్డులో భారీ జనసంద్రోహంతో గడప గడప తిరుగుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కరపత్రాన్ని పంచుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో 16వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా మహిళలు అభిమానులు, శ్రేయోభిలాషులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష యాదవ్,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

## తిరుమలనుంచి ప్రక్షాళన మంత్రి పయ్యావుల కేశవ్

అమరావతి కోట్లాది మంది భక్తులకి ఉన్న అనేక అనుమానాలకి కల్తీ నెయ్యి లడ్డుపై జరుగుతున్న చర్చపై అందరికి తెలియచేయాలనీ అనుకుంటున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.

గత పాలకుల సమయంలో లడ్డులో సువాసన లేకపోవడంపై భక్తులు అనేక సందేహాలు తీసుకొచ్చారు. నెయ్యి నూనెలా కారిపోతుందని మంచి నెయ్యి లక్షణాలు లేవని తెలియచేశారు. కూటమి అధికారంలోకి వచ్చాక మొదటి రెండు డెసిషన్స్ శ్యామలరావును తిరుమల ఈఓగా నియమించారు. తిరుమల నుంచి ప్రక్షాళన మొదలు పెట్టాలనే ఉద్దేశంతో ప్రసాదం నుంచి అన్నిటిలో నాణ్యత ఉండాలని కూటమి నిర్ణయం తీసుకుందని అన్నారు.

# రాజ్యసభకు చిరంజీవి...?



విజయవాడ, ఫిబ్రవరి 5, ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి 20 నెలల పాలన పూర్తి చేసుకుంది. ప్రజల్లో ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో దూకుడుగా వ్యవహరిస్తోంది. అయితే టిడిపి శ్రేణులు గట్టిగానే ఢీకొడుతున్నాయి. వారితో పోల్చుకుంటే జనసేన నేతలు స్పందించడం లేదు. దీనిపైనే చర్చ నడుస్తుండగా పార్టీ శ్రేణులకు గట్టి సంకేతాలు పంపారు పవన్ కళ్యాణ్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గట్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. వారిద్దరి మధ్య కీలక రాజకీయ చర్చలు జరిగాయి. లడ్డూ వివాదం నేపథ్యంలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విషయంలో అనుసరించాల్సిన అంశాలపై వారిద్దరి మధ్య చర్చ సాగింది. సహజంగానే ఇద్దరు నేతల ఏకాంత భేటీ అంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి అయి ఉంటుంది. మరోవైపు ఇటీవల పవన్ ఢిల్లీ వెళ్లి వచ్చారు. దీంతో ఇద్దరి భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.తిరుమల లడ్డూ తయారీకి సంబంధించి వాడిన నెయ్యిలో వైసిపి హయాంలో జంతు కొవ్వు కలిసిందన్నది ప్రధాన ఆరోపణ. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం గత కొద్ది నెలలుగా విచారణ చేపట్టింది. ఇటీవల కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మరోవైపు సిబిఐ ల్యాబ్ నిర్ధారణ అంటూ ఒక విషయం బయటపడింది. ఆ నెయ్యిలో జంతు కొవ్వు కలపలేదన్నది ఒక వాదన. వాడినది మాత్రం ఆవు పాలతో తయారు చేసిన నెయ్యి కాదని.. కొన్ని రసాయనాల మిశ్రమాలతో తయారు చేసింది అంటూ మరో వాదన. ఈ విషయంలో అధికార విపక్షాల మధ్య గట్టి ఫైట్ నడుస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వెలిసాయి. దానికి వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాప ప్రక్షాళన యాత్ర చేపట్టింది. అందులో భాగంగా మాజీమంత్రి అంబటి రాంబాబును టిడిపి శ్రేణులు అడ్డగించాయి. ఈ క్రమంలో ఆయన సీఎం చంద్రబాబుపై బూతు వ్యాఖ్యలు చేశారు. ఆయన అరెస్టు జరిగింది. ఈరోజు అంబటి కుటుంబ సభ్యులను జగన్మోహన్ రెడ్డి పరామర్శించారు. అయితే ఈ ఎపిసోడ్ నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.అయితే ఇటీవల ఢిల్లీ వెళ్లి వచ్చారు పవన్ కళ్యాణ్. కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. అయితే హోం శాఖ మంత్రి అమిత్ షాను కలవడం మాత్రం కొత్త చర్చకు దారితీసింది. రాజ్యసభ పదవి కోసమే పవన్ ఢిల్లీ వెళ్లారని ప్రచారం జరిగింది. ఈ ఏడాది జూన్లో ఏపీ నుంచి నలుగురు రాజ్యసభ సభ్యులు పదవీ విరమణ చేయనున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని.. టిడిపికి చెందిన సానా సతీష్ పదవీ విరమణ చేయనున్నారు. గతంలో నాలుగు రాజ్యసభ పదవులకు గాను.. బిజెపి, టిడిపి రెండు పదవులు చొప్పున తీసుకున్నాయి. జనసేనకు రాజ్యసభలో ఇంతవరకు ప్రాతినిధ్యం లేదు. అందుకే ఈసారి తమకు చాన్స్ ఇవ్వాలని కోరేందుకు పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లినట్లు ఒక ప్రచారం అయితే మాత్రం జరిగింది.అయితే ఈరోజు సీఎం చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ రాజ్యసభ పదవుల కోసమేనన్న చర్చ నడుస్తోంది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జనసేనకు ఒక రాజ్యసభ పదవి ఖాయమని తెలుస్తోంది. ప్రధానంగా లింగమనేని రమేష్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కానీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ చిరంజీవి పేరు తెరపైకి తెస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చిరంజీవిని రాజ్యసభకు పంపితే జరిగే లాభనష్టాలు గురించి వారిద్దరూ చర్చించుకున్నట్లు కూడా టాక్ నడుస్తోంది. గతంలో కూడా చిరంజీవి విషయంలో రకరకాల ప్రచారాలు జరిగాయి. వైసిపి కూడా చిరంజీవిని రాజ్యసభకు ప్రమోట్ చేయాలని ప్రయత్నించినట్లు ఊహాగానాలు వచ్చాయి. అయితే ఇప్పుడు మరోసారి పవన్ చిరంజీవిని రాజ్యసభకు పంపిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే రాజకీయాలకు దూరంగా.. సినిమాల్లో బిజీగా ఉన్నారు చిరంజీవి. అందుకే ఈ ప్రచారంలో ఎంత వాస్తవం ఉందనేది తెలియాలి.

# పిపిపి విధానంలో కుంకుమసాగు

విశాఖపట్టణం, ఫిబ్రవరి 5, పిపిపి మోడల్ కింద లంబసింగిలో పెద్ద ఎత్తున కుంకుమ పువ్వును పండించడానికి కంపెనీలకు అనుమతించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల పనితీరును సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక గిరిజన వర్గాల భాగస్వామ్యంతో కుంకుమ పువ్వు సాగుకు పిలుపునిచ్చారు. “స్థానిక గిరిజన వర్గాల భాగస్వామ్యంతో పిపిపి (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) మోడల్ కింద లంబసింగిలో పెద్ద ఎత్తున కుంకుమ సాగును చేపట్టడానికి సిద్ధంగా ఉన్న కంపెనీలకు అనుమతి ఉంటుంది” అని చంద్రబాబు ప్రకటనలో తెలిపారు.ఆంధ్రా కశ్మీర్‌గా పిలుచుకునే లంబసింగి, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతపల్లి మండలంలోని ఒక చిన్న గ్రామం. లంబసింగి ఇప్పటికే కాఫీ, మిరియాలు మరియు స్ట్రాబెర్రీ పంటలను పండిస్తోంది. ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సాగును అభివృద్ధి చేయాలని, అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం సాగు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ సౌకర్యాలతో పాటు అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. అరటి ఉత్పత్తిలో దక్షిణాది రాష్ట్రం దేశంలో రెండో స్థానంలో ఉన్నప్పటికీ, ఎగుమతుల్లో లోపం ఉందని ముఖ్యమంత్రి గమనించారు. దానిపై ప్రధానంగా దృష్టి పెట్టి ఎగుమతులను పెంచాలని అధికారులకు సూచించారు. ఆక్వాకల్చర్ గురించి ఆలోచిస్తూ, ఆక్వాకల్చర్ కార్యకలాపాల నమోదు తప్పనిసరి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద సహజ వ్యవసాయ కేంద్రంగా మార్చడానికి చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. త్వరలోనే మామిడి ప్రాసెసింగ్ పరిశ్రమల యజమానులతో సమావేశం ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం కూడా ప్రభుత్వం ఆలోచిస్తోందని తెలిపారు. విజయవాడలో పీపీపీ విధానంలో పూల మార్కెట్ నిర్మించడానికి కూడా చంద్రబాబు ఓకే చెప్పారు. డిజి రైతుబజార్ యాప్, వ్యవసాయ యంత్ర పరికరాలు అందించేందుకు ఏపీ ఏఐఎంఎస్ యాప్, కిసాన్ డ్రోన్ యాప్‌లను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. రాష్ట్రాన్ని ప్రకృతి వ్యవసాయ క్షేత్రంగా మార్చే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామన్నారు సీఎం చంద్రబాబు. ఇప్పుడు 18 లక్షల మందికిపైగా రైతులు ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారని దాన్ని నాలుగేళ్లలో 50 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రకృతి ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రెస్‌బిలిటీ సౌకర్యాలు పూర్తి చేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంపై సుభాష్ పాలేకర్‌తో శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులు తెలిపారు. రసాయన ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని, దీంతో రైతులకు పెట్టుబడి వ్యయం తగ్గి, పంట ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందన్నారు చంద్రబాబు. ఏఐ ఆధారిత క్రాప్ అడ్వయిజరీ ‘భారత్ విస్తార్’ వంటి వాటిని రాష్ట్రంలోనూ వినియోగించుకోవాలన్నారు. యూఎస్, ఈయూతో ట్రేడ్ ఒప్పందం వేళ రాష్ట్రం నుంచి రొయ్యలు, ఎండుమిర్చి, మామిడి, వరి, ప్రాసెస్డ్ ఫుడ్ ఎగుమతులు పెంచుకునేందుకు మరింత అవకాశం కలిగిందని అధికారులు వివరించగా, అయితే నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చూడాలని సీఎం అన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు సంబంధించి కేంద్ర పాలసీలకు అనుగుణంగా రాష్ట్ర పాలసీలు ఉండాలని చెప్పారు.

# రాయలసీమకు మహర్ధశ

కర్నూలు, ఫిబ్రవరి 5, ఆంధ్రప్రదేశ్‌లో మరో పోర్టుకు సంబంధించి లైన్ క్లియర్ అయ్యింది. ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న దుగరాజుపట్నం పోర్టుకు సంబంధించిన భూసేకరణకు మార్గం సుగమం అయ్యింది. మొత్తం 2,170.70 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతో ఇబ్బందులు తొలగిపోయాయి. ఇప్పటికే ఫీజుబులిటీ రిపోర్ట్ కూడా కేంద్రం దగ్గరకు వెళ్లింది. త్వరలోనే పోర్టుకు సంబంధించిన పనులు ప్రారంభం అవుతాయని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సహకారంతో పోర్టులపై ఫోకస్ పెట్టింది. కొన్ని ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉండగా.. మరికొన్ని భూసేకరణ దశలో ఉన్నాయి. తాజాగా మరో కొత్త పోర్టుకు సంబంధించి అప్డేట్ వచ్చింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తిరుపతి జిల్లా దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు, నేషనల్ మెగా నౌకానిర్మాణ క్లస్టర్‌కు లైన్ క్లియర్ అయ్యింది. ఈ పోర్టుకు సంబంధించిన టెక్నికల్ ఫీజిబులిటీ నివేదికను రైట్స్ అనే సంస్థ సిద్ధం చేసి కేంద్రానికి పంపించారు. కేంద్రం బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించిందని.. త్వరలో పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉందంటున్నారు. దుగరాజపట్నం పోర్టుకు సంబంధించి అవసరమైన టెక్నికల్ సహకారాన్ని విశాఖపట్నం పోర్టు అథారిటీ అందిస్తుందని చెబుతున్నారు.కేంద్రం సహకారంతో ఈ ప్రాజెక్టును దశలవారీగా అభివృద్ధి చేస్తారు. కేంద్రం బడ్జెట్‌లో మారిటైంకు సంబంధించి బడ్జెట్‌లో రూ.1,765 కోట్లు కేటాయించగా.. వీటి నుంచి ఎక్కువ వాటా దుగరాజపట్నం ప్రాజెక్టుకు వస్తుంది అంటున్నారు. దుగరాజపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు- షిప్ బిల్డింగ్ క్లస్టర్ కోసం భూముల్ని సేకరించనున్నారు. దీని కోసం 2,170.70 ఎకరాల భూమి కావాలని ఇటీవల నివేదికలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా తిరుపతి జిల్లాలో 1,995.04 ఎకరాలు, నెల్లూరు జిల్లాలో 175.66 ఎకరాలు సేకరించాల్సి ఉంటుంది.తిరుపతి జిల్లాలోని వలమేడులో అత్యధికంగా 724 ఎకరాలు, ఆ తర్వాత వగ్రులో 529 ఎకరాలు, పామంజిలో 489 ఎకరాలు, పాతేటిపాలెంలో 251 ఎకరాలు సేరించాలని భావిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో కోట మండలంలోని పుచ్చలపల్లిలో 129 ఎకరాలు, కొత్తపట్నంలో 46 ఎకరాలు సేకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.544.30 కోట్లను కేటాయించింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి త్వరలోనే పూర్తి వివరాలు తెలుస్తాయంటున్నారు.రాష్ట్ర విభజన సమయంలో చట్టం ప్రకారం పోర్టుకు అవసరమైన నిధులు కేంద్రం నుంచి సమకూర్చాల్సి ఉంటుంది. ఈ మేరకు దుగరాజపట్నం పోర్టు ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు రూ.30వేల కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్ అందుబాటులోకి వస్తే.. ప్రతి ఏటా ఏకంగా 5లక్షల టన్నుల సరకు రవాణా చేయొచ్చు.. పోర్టుతో పాటుగా షిప్‌యార్డు, నౌకానిర్మాణంతో పాటుగా మరమ్మతుల వ్యవస్థ కూడా చేయొచ్చు. ఈ ప్రాజెక్టును మారిటైం బోర్డు, వీపీఏ (విశాఖపట్నం పోర్టు అథారిటీ) కలిసి అభివృద్ధి చేస్తాయి. వాస్తవానికి దుగరాజుపట్నం పోర్టు ప్రతిపాదనలు ఎన్నో ఏళ్లుగా ఉంది.. కానీ పేపర్ల వరకే పరిమితం అయ్యింది. ఇప్పుడు కేంద్రం సహకారంతో ఏపీ ప్రభుత్వం భూసేకరణ దిశగా అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే తిరుపతి, నెల్లూరు జిల్లాల రూపురేఖలు మారిపోతాయి అంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కి ఆలోచనా విధానంగానీ, దూరదృష్టి గానీ, ఎలాంటి ప్రణాళిక గానీ లేవు

## తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ ప్రధాని నరేంద్ర మోదీ



న్యూ డిల్లీ ఫిబ్రవరి 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); : కాంగ్రెస్ పార్టీ పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి ఒక ఆలోచనా విధానంగానీ, దూరదృష్టి గానీ, ఎలాంటి ప్రణాళిక గానీ లేవని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభ లో ప్రధాని సమాధానం ఇచ్చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీరుపైనా మండిపడ్డారు. తాను ప్రసంగిస్తున్న సమయంలో ఖర్గే సహా విపక్ష నేతలు నినాదాలు చేయడంతో ప్రధాని మోదీ ఈ విధంగా స్పందించారు. ప్రధాని ప్రసంగాన్ని వ్యతిరేకించిన విపక్ష సభ్యులు.. దేశంలో నియంతృత్వం నడవదంటూ నినాదాలు చేశారు. సభ్యుల నిరసన మధ్యే ప్రధాని మోదీ తన ప్రసంగం కొనసాగించారు.ఈ క్రమంలోనే విపక్ష సభ్యులు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో ప్రధాని మోదీని చుట్టుముట్టేందుకు కాంగ్రెస్ సభ్యులు ప్లాన్ చేసినట్లు తెలిసిందని స్పీకర్ ఓంబిర్లా పేర్కొన్నారు. విపక్షాల నిరసనల దృష్ట్యా ప్రధాని మోదీని సభకు రావొద్దని తానే సూచించానని ఆయన చెప్పారు. కాగా లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం సిగ్గుచేటని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

## ఇల్లందు మున్సిపాలిటీ 13వ వార్డు ఎన్నికల ప్రచారంలో మల్లి బాబు యాదవ్





**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి 5 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాల వారికి అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎలాంటి అవినీతికి అవకాశం ఇవ్వకుండా పారదర్శకమైన పాలన అందిస్తుందని, కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే తెలంగాణకు అభివృద్ధి సాధ్యమవుతుందని, పల్లెలు కాకుండా పట్టణాభివృద్ధి ని దృష్టిలో పెట్టుకుని అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాల్సిందిగా, 13వ వార్డు అభ్యర్థి మడుగు సాయి సుధ ను గెలిపించవలసిందిగాఇల్లందు మున్సిపాలిటీ ఓటర్ల కు మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు.

గురువారం నాడు ఇల్లందు మున్సిపాలిటీ 11, 12, 13 ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక రకాలుగా తెలంగాణను నిలువు దోపిడీ చేసిందని, పేద ప్రజలను కార్మికులను కర్షకులను, రైతులను అనేక రకాలుగా మోసం చేసిందని, గతంలో గెలిచిన ప్రజా ప్రతినిధులు అధికార పార్టీని అడ్డుపెట్టుకొని ఇల్లందు మున్సిపాలిటీ లో ఇసుక మాఫియా భూ అక్రమ దందాలు చేపట్టారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శీనన్న అండతో మన ఎమ్మెల్యే కోరం కనకయ్య గారి చొరవ తో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీ వ్యవస్థకోసం

ఈ సంవత్సరం జనవరిలో 3.17 కోట్ల రూపాయలతో ప్రారంభించడం జరిగిందని, మౌలిక వసతుల ఏర్పాటు కోసం దాదాపు 9 కోట్ల రూపాయలు మంజూరు చేయటం జరిగిందని మల్లి బాబు యాదవ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ 11,వ వార్డు అభ్యర్థి వెంకటలక్ష్మి,12వ వార్డు అభ్యర్థి ర
రంపా రమ్య, 13వ వార్డు అభ్యర్థి మడుగు సాయి సుధ, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,గింజల నర్సిరెడ్డి, రాశీరెడ్డి జగన్నాథరెడ్డి దమ్మాలపాటి సత్యం, నల్లమోతు లక్ష్మయ్య, వెంకట నరసయ్య, తోటకూరి శివయ్య గుజ్జర్లపూడి రాంబాబు, బొల్లి రాజు శంకు వారి సోను, మాలోత్ రాజేష్, శ్రీరాముల రాంబాబు, శంకువార్ మోహన్ లాల్, ఈశ్వర్ లాల్, బక్కతట్ల వెంకన్న మద్ది జంపయ్య, నన్నే పోయిన రవి ఈర్ల యాదగిరి యాదవ్, రాజబోయిన వెంకన్న, రాజు, శంకువార్ రాము, రాపర్తి రాజు మడుగు భాస్కర్, మడుగు సరళ ఆశా బాయి, సీత పాశి, దేవరకొండ లావణ్య ధనలక్ష్మి పాశి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# అంబటి అరెస్ట్ – వైసీపీ ప్లాన్ బి?

గుంటూరు, ఫిబ్రవరి 5, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు ఎవరికీ అర్థం కానంత గజిబిజిగా మారాయి. కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ కల్తీ అంశంపై సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం, అసలు నెయ్యే వాడలేదని చెప్పడం, మాజీ టీటీడీ అధికారుల పేర్లు బయటకు రావడం వైసీపీని డిఫెన్స్‌లో పడేసింది. అదే సమయంలో జంతువుల కొవ్వులేదన్న అంశం ఆధారంగా ఎదురుదాడి ప్రారంభించింది. ఈ సమయంలో హఠాత్తుగా రాజకీయం మారిపోయింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు వంటి నేతలు ఉద్దేశపూర్వకంగా అత్యంత అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించడం ప్రారంభించారు. ఇదంతా ఓ డైవర్షన్ గేమ్‌గా కనిపిస్తోంది. అంబటి రాంబాబు కారులో కూర్చుని మీడియా ప్రతినిధిని పిలిపించుకుని మరీ బూతులు తిట్టడం యథాలాపంగా జరిగింది కాదని స్పష్టమవుతోంది. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రభుత్వం కచ్చితంగా స్పందిస్తుందని, అరెస్టులు జరుగుతాయని వారికి ముందే తెలుసు. అరెస్టు జరిగినప్పుడు దాన్ని రాజకీయ కక్ష గా చిత్రించడం, కాపు సామాజికవర్గ కార్డును వాడటం ద్వారా వైసీపీ తన క్యాడర్‌లో మళ్లీ ఊపు తీసుకురావాలని చూస్తోంది. అంబటిని 14 రోజుల రిమాండ్‌కు పంపడం, ఆయనపై 16కు పైగా కేసులు నమోదు కావడం ద్వారా ఒక రకమైన పొలిటికల్ విక్టిమైజేషన్ ఇమేజ్‌ను సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది.వైసీపీ నేతలు సృష్టించిన ఈ బూతుల డైవర్షన్ ట్రాప్‌లో పడకుండా కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. అరెస్టులు, దాడుల వల్ల టాపిక్ మారుతోందని గమనించిన చంద్రబాబు నాయుడు, వెంటనే తన నేతలను అలర్ట్ చేశారు. చర్చను మళ్లీ లడ్డూ అంశంపైకే తీసుకువచ్చేలా మంగళవారం కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేవలం సిట్ నివేదికకే పరిమితం కాకుండా, అందులోని లోపాలను , అసలు సూత్రధారులను పట్టుకోవడానికి ఒక ప్రత్యేక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీని ద్వారా వైసీపీ బూతుల డైవర్షన్ ప్లాన్‌ను చెక్ పెట్టి, మళ్లీ లడ్డూ అస్త్రంతోనే వారిని డిఫెన్స్‌లోకి నెట్టింది.ఏపీ రాజకీయాల్లో ఈ మలుపులు అంతా ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారమే సాగుతున్నట్లు కనిపిస్తోంది. వైసీపీ తరపున ప్లాన్ చేస్తున్నది ఎవరో కానీ.. చర్చను లడ్డూ కల్తీ వంటి సెంటిమెంట్ ఇష్యూ నుంచి రాజకీయ ప్రతీకారం ఇష్యూలోకి మార్చడంలో కొంతవరకు సక్సెస్ అయ్యారు. అయితే, చంద్రబాబు తన అనుభవాన్ని రంగరించి, కేబినెట్ నిర్ణయాల ద్వారా మళ్లీ బంతిని వైసీపీ కోర్టులోకి విసిరారు. ముఖ్యంగా పయ్యావుల కేశవ్ వంటి మంత్రులు ఈ కమిషన్ కేవలం విచారణే కాకుండా, సిస్టమ్‌లోని లోపాలను సరిదిద్దేందుకే అని చెప్పడం ద్వారా ప్రభుత్వానికి ఉన్న క్లీన్ ఇంటెన్షన్ ను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.రాజకీయ పార్టీలు తమ వ్యూహాల కోసం టాపిక్స్‌ను డైవర్ట్ చేస్తున్నా, ప్రజలు మాత్రం లడ్డూ కల్తీ వ్యవహారంలో దోషులు ఎవరో తెలియాలని బలంగా కోరుకుంటున్నారు. బూతులు మాట్లాడే నేతలకు చట్టం పవర్ చూపించడం ఒక ఎత్తు అయితే, భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారిని శిక్షించడం మరో ఎత్తు. వైసీపీ నేతలు సానుభూతి కోసం ప్రయత్నిస్తుంటే, కూటమి ప్రభుత్వం న్యాయం కోసం విచారణ కమిషన్‌ను నమ్ముకుంది. ఈ డైవర్షన్ గేమ్ లో అంతిమంగా ఎవరిది పైచేయి అవుతుందన్నది ముందు ముందు తెలియనుంది.

# అమరావతి ఓఆర్ఆర్ 250 అడుగులు...

అమరావతి, ఫిబ్రవరి 5, ఏపీ రాజధాని అమరావతికి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ జరుగుతోంది. గత నెలలో నోటిఫికేషన్ జారీ చేసి భూమిని సేకరిస్తున్నారు. ఈ క్రమంలో ఓఆర్ఆర్ భూసేకరణ 140 మీటర్ల వెడల్పు బదులు 250 మీటర్ల వెడల్పు కోసం చేపడుతున్నట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో రైతులు ఆందోళన వ్యక్తం చేయగా.. అధికారులు క్లారిటీ ఇచ్చారు. ఆందోళన అవసరం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని అన్ని జిల్లాలు కనెక్ట్ చేసేలా ఔటర్ రింగ్ రోడ్డు రాబోతోంది. అమరావతి ఓఆర్ఆర్‌కు సంబంధించి భూసేరణ ప్రక్రియ కూడా చేపట్టారు. గుంటూరు, పల్నాడుతో పాటుగా ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో భూసేకరణ చేపట్టారు. అయితే ఓఆర్ఆర్‌ను 140 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తారని ప్రతిపాదించారు. అయితే అమరావతి ఔటర్‌కు సంబంధించిన గెజిట్‌లో మాత్రం 250 మీటర్లుగా పేర్కొన్నారట. దీంతో రైతులు అధికారుల్ని అడిగి క్లారిటీ తీసుకుంటున్నారట.. 250 మీటర్లు ముందు జాగ్రత్త మాత్రమేనని.. ఓఆర్ఆర్‌ను మాత్రం 140 మీటర్ల వెడల్పుతోనే నిర్మిస్తామని అధికారులు చెబుతున్నారట.

మామూలుగా అధికారులకు 3ఏ నోటిషికేషన్ ప్రక్రియ పూర్తి చేయకుండా భూమి సర్వేకు హక్కు ఉండదు అంటున్నారు. అప్పుడు కొలతలు తీసి హద్దులు వేయలేరని.. జీపీఎస్‌పై ఆధారపడాలి అంటున్నారు. జీపీఎస్‌ను 140 మీటర్ల వెడల్పు ప్రామాణికంగా తీసుకుని హద్దులు నిర్ణయిస్తే.. కొన్ని చోట్ల 5 నుంచి 10 మీటర్లు తేడా వస్తుంది అంటున్నారు.

అదే జరిగితే ఈ ప్రక్రియ మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తుందని.. ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుందంటున్నారు. అందుకే ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గెజిట్ నోటిఫికేషన్‌లో 250 మీటర్లుగా పేర్కొన్నారట. భూసేకరణకు సంబంధించి అభ్యంతరాలను స్వీకరించిన తర్వాత సర్వే పూర్తి చేసిన అనంతరం 140 మీటర్లకే కొలత వేసి సరిహద్దులు వేస్తారు. ఆ మేరకు మాత్రమే భూమిని కూడా తీసుకుంటారు.. ఈ అంశాలను తుది నోటిఫికేషన్‌లో పొందుపరుస్తారని చెబుతున్నారు. ఎవరికి ఆందోళన అవసరం లేదంటున్నారు.

అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని నాలుగు మండలాల్లోని గ్రామాల్లో భూసేకరణ కోసం గత నెలలో నోటిఫికేషన్ విడుదల చేశారు. అందులో ఓఆర్ఆర్ 140 బదులుగా 250 మీటర్ల భూసేకరణ ఉంటుందని పేర్కొన్నారు. అందుకే రైతులు ఒకింత ఆందోళనలో ఉన్నారట. 140 కాకుండా 250 తీసుకుంటే తాము నష్టపోతామన్నది రైతుల వాదన.. అధికారులు మాత్రం ఎలాంటి ఆందోళన అవసరం లేదంటున్నారు. రైతులకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదని.. 140 మీటర్ల భూమి మాత్రమే తీసుకుంటామన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎయిడ్స్ మరణాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 5 లుగు రాష్ట్రాల్లో హెచ్ఐవీ డేంజర్ బెల్స్ మోగిస్తోంది. గతంలో కేసులు తగ్గినా.. ఇటీవలికాలంలో విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో మరణాలు పెరుగుతున్నాయి. కేంద్రం ప్రకారం, 2020?24 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో 32,642 మంది, తెలంగాణలో 11,498 మంది హెచ్ఐవీతో మరణించారు. మొత్తం 44,140 మరణాలు రికార్డు అయ్యాయి.ఏపీలో హెచ్ఐవీ మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో టెస్టింగ్, చికిత్స సౌకర్యాల కొరత, అవగాహన లోపం కారణంగా వ్యాధి బాధితులు మరణిస్తున్నారు. రాష్ట్ర వైద్య శాఖ ఈ ట్రెండ్‌ను అరికట్టే చర్యలు చేపట్టాలి.తెలంగాణలో 11,498 మరణాలు రికార్డయ్యాయి. నగరాల్లో ఏఆర్‌టి సౌకర్యాలు మెరుగ్గా ఉన్నప్పటికీ, గ్రామాల్లో వ్యాప్తి, టెస్టింగ్ లోపాలు సమస్య. యువతలో వ్యాప్తి పెరుగుతోంది. వైరస్ గుర్తింపులో జాప్యం కారణంగా మరణాలు జరుగుతున్నాయి. వైద్య సేవల ఆలస్యం, స్టిగ్మా, టెస్టింగ్‌లో భయం మరణాలకు దారితీస్తున్నాయి. రెండు రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమవుతున్నాయిహెచ్ఐవీ మరణాలు రెండు రాష్ట్రాల వైద్య వ్యవస్థల్లో లోపాలను సూచిస్తున్నాయి. ఉచిత టెస్టింగ్, ఏఆర్‌టీ మందులు, అవగాహన కార్యక్రమాలు పెంచాలి. యువతపై దృష్టి పెట్టి, స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేస్తే మరణాలు తగ్గుతాయి. కేంద్ర, రాష్ట్రాలు కలిసి చర్యలు తీసుకోవాలి.

# కాంగ్రెస్, డీఎంకే మధ్య గ్యాప్

చెన్నై, ఫిబ్రవరి 5 తమిళనాడు రాష్ట్రంలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ రకరకాల సమీకరణాలు వెలుగులోకి వస్తున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో ప్రస్తుతం డీఎంకే అధికారంలో ఉంది. స్టాలిన్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. డీఎంకే పార్టీ కాంగ్రెస్ లీడ్ చేస్తున్న ఇండియా కూటమిలో కీలక భాగస్వామిగా ఉంది. త్వరలో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే పార్టీకి కాంగ్రెస్ మద్దతు పలుకుతోంది.ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ పరాశక్తి సినిమా తమిళనాడు రాష్ట్రంలో డీఎంకే, కాంగ్రెస్ పార్టీ మధ్య చిచ్చు పెట్టినట్టు వార్తలు వస్తున్నాయి. దీనికి సంబంధించి జరిగిన ఒక సంఘటన ఇప్పుడు ఆ రాష్ట్రంలో సంచలనంగా మారింది. తమిళనాడు రాష్ట్రంలో 1965లో హిందీ వ్యతిరేక పోరాటం జరిగింది. నాడు ఆ పోరాటాన్ని అన్నాదురై చేపట్టారు. హిందీ వ్యతిరేక ఉద్యమం జరుగుతున్నప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. నాడు ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ కొనసాగుతున్నారు.తమిళనాడులో డీఎంకే అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వలేదు. తమకు మంత్రి పదవులు ఎందుకు ఇవ్వలేదనే అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి తమిళనాడులో లేదు. ఎందుకంటే గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకేకు బంపర్ మెజారిటీ వచ్చింది. ఏదోకూటమిలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీతో డిఎంకె దోస్తీ కొనసాగించింది. అందువల్లే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు డీఎంకే మంత్రి పదవులు ఇవ్వలేదు.ఇటీవల సంక్రాంతి కానుకగా తమిళనాడు రాష్ట్రంలో పరాశక్తి అనే సినిమా విడుదలైంది. ఆ సినిమాలో శివ కార్తికేయన్ హీరోగా నటించాడు. ఆ సినిమాలో అంశాలు వివాదాస్పదంగా మారాయి. ఇటీవల బడ్జెట్ కు సంబంధించి ఓ న్యూస్ ఛానల్ లో చర్చ నడిచినప్పుడు.. పరాశక్తి సినిమా చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా డిఎంకే సంబంధించిన ఓ నాయకుడు హిందీ వ్యతిరేక ఉద్యమం గురించి ప్రస్తావించారు. ఈ క్రమంలో ఆ న్యూస్ ప్రజెంటర్ కల్పించుకొని నాడు డీఎంకే హిందీ వ్యతిరేక ఉద్యమం చేసినప్పుడు కేంద్రంలో అధికారంలో ఉంది కాంగ్రెస్ పార్టీ కదా అని అన్నారు. దీంతో డీఎంకే నాయకుడికి మాట్లాడే అవకాశం లేకుండా పోయింది. ఇప్పుడు ఇక పరాశక్తి సినిమా లో చూపించిన కొన్ని సన్నివేశాలు కాంగ్రెస్, డీఎంకే మధ్య విభేదాలను పెంచినట్టు వార్తలు వస్తున్నాయి. దీంతో కాంగ్రెస్ పార్టీలో చాలామంది నాయకులు విజయ పార్టీతో గుర్తుపెట్టుకోవాలని సూచిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఇంతవరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. అయితే భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూడాల్సి ఉందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# కాంగ్రెస్ పాలనకు రిఫరెండం...

హైదరాబాద్, ఫిబ్రవరి 5, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు కనిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్, దూకుడు మీదున్న బీజేపీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని అగ్రనేతలను రంగంలోకి దించగా, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం స్థానిక నేతలకే బాధ్యత వదిలేసింది. తెలంగాణలోని 123 మున్సిపల్ , 7 కార్పొరేషన్లకు జరుగుతున్న ఈ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ తన పాలనకు ఒక రెఫరెండంగా భావిస్తోంది. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల్లో పర్యటిస్తూ ప్రచారాన్ని హోరెత్తించాలని నిర్ణయించారు. పట్టణ ఓటర్లను ఆకట్టుకునేందుకు వరాల జల్లు కురిపిస్తూ, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా తన పట్టును నిరూపించుకోవాలని చూస్తున్నారు. కేడర్‌లో ఉత్సాహం నింపేలా ప్రతి మున్సిపాలిటీకి మంత్రులను ఇన్-ఛార్జులుగా నియమించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. బీజేపీ సైతం ఏమాత్రం తగ్గడం లేదు. జాతీయ అధ్యక్షుడు స్వయంగా ప్రచారానికి వస్తుండటమే కాకుండా, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి వారు గల్లీ గల్లీ తిరుగుతున్నారు. వీటికి అదనంగా, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండు రోజుల పాటు తెలంగాణలో బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనుండటం ఆ పార్టీకి పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. జనసేన మద్దతుతో సెటిలర్ల ఓట్లను, యువత ఓట్లను గంపగుత్తగా కొల్లగొట్టాలన్నది బీజేపీ వ్యూహం. ఇంతటి భారీ యంత్రాంగాన్ని దింపడం ద్వారా రాష్ట్రంలో తామే ప్రత్యామ్నాయం అనే సంకేతాన్ని ఆ పార్టీ పంపిస్తోంది. ఈ హడావుడి మధ్య బీఆర్ఎస్ తీరు రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది. గతంలో ప్రతి చిన్న ఎన్నికనూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకునే అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఈసారి ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. కేవలం ప్రెస్ మీట్లకే పరిమితమవుతూ, క్షేత్రస్థాయి ప్రచార బాధ్యతలను స్థానిక ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్-ఛార్జులకే వదిలేశారు. అభ్యర్థుల ఎంపిక కూడా వారికే ఇచ్చారు. దీనివల్ల పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన స్తబ్ధత నెలకొంది. బీఆర్ఎస్ ఈ ఎన్నికలను లైట్ తీసుకోవడం వెనుక లోతైన రాజకీయ కారణాలు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఎన్నికల్లో ఫలితాలు తారుమారైతే, ఆ ఓటమి బాధ్యతను తమపై వేసుకోకుండా తప్పించుకోవడానికే అగ్రనేతలు దూరంగా ఉంటున్నారన్న వాదన బలంగా వినిపిస్తోంది. ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించడం ద్వారా.. ఫలితాలు బాగుంటే పార్టీ పుంజుకుందన్న ప్రచారం, తేడా వస్తే స్థానిక నేతల వైఫల్యంగా చూపించే వీలుంటుందని పార్టీ పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఇది కార్యకర్తలను నిరుత్సాహానికి గురిచేస్తోంది. కాంగ్రెస్ తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి, బీజేపీ తన బలాన్ని నిరూపించుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతుంటే.. బీఆర్ఎస్ మాత్రం డిఫెన్సివ్ మోడ్‌లో కనిపిస్తోంది.

## డ్వాక్రా మహిళల ఆందోళన

పల్నాడు నరసరావుపేట స్టేడియం ఎదుట డ్వాక్రా మహిళలు ఆందోళనకు దిగారు. నరసరావుపేటకి చెందిన ఆర్ పి చల్లా కొటేశ్వరి మోసం చేసిందని చెబుతున్నారు. తమకు చెప్పకుండా తమ బ్యాంకు ఖాతాలో ఉన్న 32 లక్షల పొదుపు సొమ్ముని డ్రా చేసిందని మహిళలు ఆరోపణ. పోలీసులు,బ్యాంకు అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదంటున్నారు.

మొత్తం 120 మంది డ్వాక్రా మహిళలు కట్టిన డబ్బులు సొంతానికి కోటేశ్వరి వాడుకుంది. ఇప్పుడు డబ్బులు చెల్లించాలని బ్యాంకు అధికారులు నోటీసులు పంపుతున్నారని డ్వాక్రా బాధితులు చెబుతున్నారు. న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మహిళలు ఆందోళనతో సత్తెనపల్లి నుంచి నరసరావుపేటకి కొద్దిసేపు వాహన రాకపోకలు నిలిచిపోయాయి.

# జగన్ కు జాతీయ స్థాయిలో ఎవరు..

విజయవాడ, ఫిబ్రవరి 5 ఏపీలో(కక్షపూరిత రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో పోరాటం చేయాలని భావిస్తోంది. ఈరోజు ఆ పార్టీ ఎంపీలు పార్లమెంట్ వద్ద నిరసన తెలిపారు. ఏపీలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. మరోవైపు జాతీయస్థాయిలో ఉద్యమించాలని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారు. పార్టీ నేతలతో ఈరోజు కీలక చర్చలు జరిపారు. రేపు గుంటూరు వెళ్లి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. శుక్రవారం మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటికి వెళ్ళనున్నారు. అయితే జాతీయస్థాయిలో టిడిపి కూటమి ప్రభుత్వ తీరును ఎండగట్టాలని చూస్తున్నారు జగన్. అన్ని రాజకీయ పార్టీలను కలవాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో కలిసి వచ్చే పార్టీలు ఏవి? అనే ప్రశ్న వినిపిస్తోంది. ఇప్పటివరకు బిజెపి అడిగిందే తడువుగా అన్ని రకాల సాయం అందిస్తూ వచ్చారు జగన్మోహన్ రెడ్డి. ఇప్పుడు అదే బిజెపి భాగస్వామ్యంతో నడుస్తున్న కూటమి ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధపడుతున్నారు. దీంతో జాతీయస్థాయిలో కలిసి వచ్చే పార్టీలు ఏవి అనే ప్రశ్న ఉత్పన్నం అవుతోందికూటమి అధికారంలోకి వచ్చిన కొత్తలో ఇదే మాదిరిగా జగన్మోహన్ రెడ్డి) ఢిల్లీలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. దీక్ష కూడా చేశారు. ఆ సమయంలో ఇండియా కూటమి తరపున చాలా పార్టీలు వచ్చాయి. యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ వచ్చి సంఘీభావం ప్రకటించారు. ఒకటి రెండు పార్టీలు తమ ప్రతినిధులను పంపించాయి. అయితే అప్పట్లో జగన్మోహన్ రెడ్డి ఇండియా కూటమి వైపు చారకపోయినా జాతీయస్థాయిలో ఇతర పార్టీలతో స్నేహం చేస్తారని అంతా భావించారు.

అయితే ఇండియా కూటమి పార్టీలతో స్నేహం చేస్తే బిజెపికి కోపం వస్తుందని భావించి వెనక్కి తగ్గారు. అందుకే ఇప్పుడు ఆ పార్టీలన్నీ జగన్మోహన్ రెడ్డికి వచ్చి మద్దతు తెలుపుతాయా? ఆ ఛాన్స్ ఉందా? అనేది మాత్రం తెలియడం లేదు.

మొన్నటి ఎన్నికల ఫలితాల వరకు జగన్మోహన్ రెడ్డి కి జాతీయస్థాయిలో మంచి ఇమేజ్ ఉండేది. ఎందుకంటే పార్టీ ఆవిర్భావం తర్వాత 2014లో జరిగిన తొలి ఎన్నికల్లో 67 స్థానాలతో మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. 2019 ఎన్నికల్లో ఏకంగా ప్రభంజనం సృష్టించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 175 సీట్లకు గాను 151 చోట్ల భారీ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అందుకే జాతీయస్థాయిలో ప్రత్యేక స్థానం సంపాదించారు. కానీ అదే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో కేవలం 11 స్థానాలకు పరిమితం కావడంతో.. జగన్ పై ఉన్న అంచనాలు తప్పాయి.

ఆయన ప్రజల నమ్మకాన్ని కోల్పోయారని జాతీయ పార్టీలు గుర్తించాయి. కేవలం చరిష్మపై ఆధారపడి ఆయన పార్టీని నడుపుతున్నారే తప్ప.. విధానపరమైన నిర్ణయాలు కానీ.. సిద్ధాంతాలు కానీ పట్టించుకోరు అన్న విమర్శ ఆయనపై ఉంది. అందుకే ఈసారి జాతీయస్థాయిలో ఉద్యమిస్తామని చెబుతున్న జగన్మోహన్ రెడ్డికి.. ఇతర పార్టీల మద్దతుపై అనేక రకాల అనుమానాలు ఉన్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో??

# ఫోన్ ట్యాపింగ్ కేసు నెక్స్ట్ ఏంటీ...

హైదరాబాద్, ఫిబ్రవరి 5,తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పుడు నిర్ణయాత్మక దశకు చేరుకుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ అధికారులు సుదీర్ఘంగా విచారించడంతో ఈ కేసులో ప్రధాన అంకం ముగిసింది. తర్వాత సిట్ ఏమి చేయబోతోందన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. కానీ సిట్ కు అసలు సవాల్ ఇప్పుడే ప్రారంభమైందన్న భావన వినిపిస్తోంది. ఆదివారం కేసీఆర్ నివాసంలో సుమారు ఐదు గంటల పాటు సాగిన సిట్ విచారణ ఈ కేసులో కీలక మలుపు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తన ప్రభుత్వానికి తెలియకుండానే జరిగిందని, చట్టబద్ధమైన నిఘాకు, అక్రమ ట్యాపింగ్‌కు తేడా ఉందని కేసీఆర్ వాదించినట్లు తెలుస్తోంది. అయితే, సిట్ అధికారులు ఆయన ముందు ఉంచిన సాంకేతిక ఆధారాలు ఈ కేసును మరింత ఆసక్తికరంగా మార్చినట్లుగా చెబుతున్నారు. ముఖ్యంగా ప్రభాకర్ రావు వంటి అధికారుల పునర్నియామకం , రాజకీయ నేతలతో పాటు న్యాయమూర్తులు, వ్యాపారులు.. హరీష్ రావు ఫోన్లు ట్యాప్ చేయడంపై అధికారులు సంధించిన ప్రశ్నలకు సంధించినట్లుగా చెబు?తున్నారు.ఈ కేసు కేవలం రాజకీయ నిఘాకే పరిమితం కాలేదనేది సిట్ అధికారుల ప్రధాన ఆరోపణ. ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ఆసరాగా చేసుకుని కొందరు పారిశ్రామికవేత్తలను భయపెట్టి భారీగా వసూళ్లకు పాల్పడ్డారని, ఇందులో ఒక పోలీస్ మాఫియా పనిచేసిందని దర్యాప్తులో వెల్లడైంది. బీఆర్ఎస్ పార్టీకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్ల విరాళాలకు, ఈ ట్యాపింగ్ బెదిరింపులకు ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో సిట్ ఆరా తీస్తోంది. రాజకీయ అధికారాన్ని ఉపయోగించి వ్యక్తిగత గోప్యతను హరించడమే కాకుండా, దాన్ని ధనార్జనకు వాడుకోవడం ఈ కేసులో అత్యంత తీవ్రమైన అంశం. దర్యాప్తు అధికారుల ముందున్న అతిపెద్ద సవాల్.. ధ్వంసమైన ఆధారాలను పునరుద్ధరించడం. నిందితులు హార్డ్ డిస్కులను మూసీ నదిలో పడేయడం, కీలక డేటాను డిలీట్ చేయడం ద్వారా కుట్రను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారని ఇప్పటికే గుర్తించారు. తాజాగా అందిన ఫోరెన్సిక్ నివేదికలు. క్లౌడ్ డేటా రికవరీ ద్వారా సిట్ కొన్ని కీలక ఫైళ్లను వెలికి తీసినట్లుగా చెబుతున్నారు. ఈ సాంకేతిక ఆధారాలను కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి నేతల వాంగ్మూలాలతో సరిపోల్చి పక్కాగా చార్జిషీట్ రూపొందించాలని సిట్ భావిస్తోంది.న్యాయస్థానంలో కేవలం నిందితులు లేదా సాక్షుల వాంగ్మూలాలు నిలబడవు. టెలిగ్రాఫ్ చట్టం, టీ చట్టాల ప్రకారం నిబంధనలు ఎలా ఉల్లంఘించారో శాస్త్రీయంగా నిరూపించాల్సి ఉంటుంది. ఎవరి అనుమతితో ట్యాపింగ్ జరిగింది.. అనుమతి లేని నంబర్లను ఎందుకు మానిటర్ చేశారు అనే ప్రశ్నలకు సిట్ ఇచ్చే సమాధానాలే ఈ కేసు భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. ఇప్పటికే ఆరుగురు అధికారులపై మొదటి చార్జిషీట్ దాఖలు చేసిన పోలీసులు, ఇప్పుడు కుట్ర' కోణంలో సప్లిమెంటరీ చార్జిషీట్ వేయనున్నారు. ఇందులో కేసీఆర్ పేరును నిందితుడు గా చేరుస్తారా లేక సాక్షి గా ఉంచుతారా అన్నది సర్వత్రా ఉత్కంఠ రేపుతోంది. ఒకవేళ నేరపూరిత కుట్రలో ఆయన ప్రమేయం ఉందని ఆధారాలు దొరికితే, అరెస్టుల పర్వం మళ్లీ మొదలయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# పక్కా ప్లాన్ తో గులాబీ వ్యూహం

హైదరాబాద్, ఫిబ్రవరి 5, పురపోరుతో మళ్లీ గాడిన పడి పూర్వవైభవం దిశగా సాగాలని భారత రాష్ట్ర సమితి ఆశాభావంగా వెళ్తోంది. సర్పంచ్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో పార్టీ గుర్తులతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన స్థానాలు దక్కించుకోవాలని గులాబీ పార్టీ భావిస్తోంది. బాకీ కార్డుల ద్వారా కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే పదేళ్ల కేసీఆర్ హయాంలో చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఇందుకోసం మున్సిపాల్టీలు, కార్పొరేషన్లకు పార్టీ తరపున సమన్వయకర్తలను కూడా నియమించారు. పెద్దపెద్ద సమావేశాలు, రోడ్ షోలు లేకుండా స్థానికంగానే ప్రచారం నిర్వహించాలని బీఆర్?ఎస్ నిర్ణయించింది.వరుస ఎన్నికల్లో ఓటమితో ఇబ్బంది పడుతున్న భారత రాష్ట్ర సమితి ఇటీవలి పంచాయతీ ఎన్నికల ఫలితాలతో కాస్తా హుషారుగా కనిపిస్తోంది. సర్పంచ్ ఎన్నికల్లో నాలుగు వేలకు పైచిలుకు స్థానాలు పార్టీ మద్దతు దారులు గెలుపు పొందారని అంటున్న బీఆర్?ఎస్ అదే ఉత్సాహంతో పట్టణ ప్రాంత స్థానిక సంస్థల ఎన్నికల బరిలో దిగుతోంది. ఎన్నికలు జరుగుతున్న 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లలో మెరుగైన సంఖ్యలో స్థానాలే లక్ష్యంగా ముందుకెళ్తోంది. ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా ఉమ్మడి జిల్లాల వారీగా ప్రజాప్రతినిధులు, ఇన్చార్జులు పార్టీ జిల్లా అధ్యక్షులతో హరీశ్ రావు, కేటీఆర్?లు సమావేశమయ్యారు.ఆయా పట్టణ ప్రాంతాల్లో ఎన్నికల సన్నద్ధతను సమీక్షించి నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో గెలుపు ఆవశ్యకత గురించి వారికి పూర్తిస్థాయిలో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు పంచాయతీ ఎన్నికలే నిదర్శనంగా బీఆర్?ఎస్ అభివర్ణిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో పరిస్థితి మరింత ఆశాజనకంగా ఉంటుందని సద్వినియోగం చేసుకుని పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికల వేళ చేరికలపై కూడా గులాబీ పార్టీ దృష్టి సారించింది. స్థానికంగా మంచి పేరు, రాజకీయంగా బలం ఉన్న నేతలను పార్టీలో చేర్చుకుంటున్నార లోక్?సభ ఎన్నికలకు ముందు పార్టీని వీడి బీజేపీలో చేరిన వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మళ్లీ సొంతగూటికి వచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి ప్రతి ఒక్క వార్డులోనూ బరిలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ అధికార పార్టీ ఒక్క వార్డును కూడా ఏకగ్రీవం చేసుకోకుండా చూడాలని అధిష్టానం స్పష్టం చేస్తోంది. అభ్యర్థిత్వాల ఎంపిక విషయంలోనూ పూర్తి జాగ్రత్తగా ఉండాలని గెలుపే ప్రాతిపదికన ఖరారు చేయాలని దిశానిర్దేశం చేస్తోంది. ఒకరి కంటే ఎక్కువ సంఖ్యలో ఆశావహులు ఉన్నచోట అవకాశం రాని వారిని బుజ్జగించి, రెబెల్స్?కు ఆస్కారం లేకుండా చూసేందుకు ప్రణాళికలు వేస్తోందిఎన్నికలు జరుగుతున్న పురపాలికల్లో ప్రత్యేకంగా సమన్వయకర్తలను పార్టీ నియమించింది. ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ వారి సమన్వయంతో జరిగేలా, క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు అధిష్టానానికి చేరవేసేలా ఈ ఏర్పాటు చేశారు. స్థానిక నేతలను సమన్వయం చేయడంతోపాటు అభ్యర్థుల ఎంపిక, నామినేషన్లు, ప్రచారం, వ్యూహం లాంటి వాటిలో సమన్వయకర్తలు కీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. బాకీ కార్డుల ద్వారా మున్సిపల్ ఎన్నికల ప్రచారం కొనసాగించాలని బీఆర్?ఎస్ తీర్మానించింది. ఇందులోభాగంగా శాసనసభ ఎన్నికల వేళ కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమల్లో వైఫల్యాలు ప్రశ్నిస్తూ ఇంటింటికీ బాకీ కార్డులు పంపిణీ చేయనున్నారు. 25 నెలల కాంగ్రెస్ పాలనలో ఎవరికి ఎంత బాకీ పడ్డారో అందులో ముద్రించారుఇదే సమయంలో పదేళ్ల కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తూనే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు నాయకత్వం సూచించింది. పూర్తిగా జిల్లాస్థాయిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నారు. పెద్దపెద్ద సభలు, సమావేశాలు, రోడ్ షోలు లేకుండా ప్రతి ఓటరును కలిసేలా ఇంటింటి ప్రచారం నిర్వహించేలా వ్యూహాలు రచిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా రానున్న శాసనసభ ఎన్నికలకు మార్గం సుగమమం చేసుకోవాలని బీఆర్?ఎస్ భావిస్తోంది. కేసీఆర్?ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలన్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలంటే ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు రాబట్టాలని లక్ష్యంగా పెట్టుకొంది.

# రెండో దశ మెట్రో పై బిగ్ అప్ డేట్

హైదరాబాద్, ఫిబ్రవరి 5, హైదరాబాద్ నగరవాసులకు మెట్రో గుడ్‌న్యూస్ చెప్పింది. రెండో విడత విస్తరణకు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చింది. మొత్తం ఐదు కారిడార్లలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు మార్గాలను నిర్మించనున్నారు. నాగోల్–శంషాబాద్.. రాయదుర్గం–నియోపోలిస్.. ఎంజీబీఎస్–చాంద్రాయణగుట్ట.. మియాపూర్–పటాన్‌చెరు.. ఎల్బీ నగర్–హయత్ నగర్ మార్గాల్లో మెట్రో అందుబాటులోకి రానుంది. ఈ ప్రాజెక్టుకు రూ.24,269 కోట్ల అంచనా వ్యయం అవుతుందని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో రోజురోజుకూ పెరుగుతున్న జనాభా.. దాని వల్ల పెరుగుతున్న ట్రాఫిక్‌ను పెరగకుండా ఉంచేందుకు ఈ మెట్రో రెండో దశ విస్తరణ చాలా కీలకం కానుంది. హైదరాబాద్ మెట్రో ఫేజ్–2పై బిగ్ అప్‌డేట్ వచ్చింది. మెట్రో విస్తరణలో భాగంగా రెండో దశలో మొత్తం 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గం నిర్మించనున్నారు. హైదరాబాద్ నగరవాసులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడంతోపాటు.. నగరంలోని మరిన్ని ప్రాంతాలకు మెట్రో రైలును విస్తరించేందుకు ఈ హైదరాబాద్ మెట్రో ఫేజ్–2ను ఏర్పాటు చేయనున్నారు. ఈ మెట్రో విస్తరణ జరిగితే.. లక్షలాది మంది నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. మెట్రో ఫేజ్–2కు సంబంధించి హైదరాబాద్ మెట్రో రైల్ కార్పొరేషన్ తాజాగా ఒక ప్రకటనను రిలీజ్ చేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.24,269 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు.

ఈ హైదరాబాద్ మెట్రో ఫేజ్–2లో భాగంగా కొత్తగా మరో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాలు ఏర్పాటు కానున్నాయి. ఇక ఈ మెట్రో ఫేజ్–2 నిర్మాణానికి ఇప్పటికే తెలంగాణ సర్కార్.. పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. అంతేకాకుండా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన రిపోర్ట్‌ను కూడా ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఇక ఈ మెట్రో ఫేజ్–2 నిర్మాణం కోసం కావాల్సిన 2787 ఎకరాల భూమిని సేకరించేందుకు ఈ ఏడాది జనవరిలోనే రాష్ట్ర మంత్రివర్గం భారీగా నిధులు కూడా మంజూరు చేసింది.

నాగోల్–శంషాబాద్ కారిడార్

మరోవైపు.. ఈ రెండో దశలో 5 కొత్త కారిడార్లను ఏర్పాటు చేయనున్నారు. నాగోల్ నుంచి శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వరకు 36.6 కిలోమీటర్ల మేర కొత్తగా మెట్రో రైలు పరుగులు తీయనుంది. ఈ మార్గంలో 24 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లే ప్రయాణికులు.. రోడ్లపై ఉండే ట్రాఫిక్ భయం లేకుండా మెట్రోలోనే ఎయిర్‌పోర్టుకు చేరుకునే అవకాశం ఉంటుంది. ఈ నాగోల్–శంషాబాద్ ఎయిర్‌పోర్టు మార్గంలో ఎక్కువ భాగం ఎలివేటెడ్ మార్గాన్నే నిర్మించనుండగా.. కొంత భాగం భూగర్భంలో 1.6 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు.

రాయదుర్గం–కోకాపేట్ నియోపోలిస్ కారిడార్

మరోవైపు.. రాయదుర్గం నుంచి కోకాపేట్ నియోపోలిస్ వరకు మరో కారిడార్‌ను ఏర్పాటు చేయనున్నారు. 11.6 కిలోమీటర్ల ఈ మార్గంలో మొత్తం 8 స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ రాయదుర్గం– కోకాపేట్ నియోపోలిస్ కారిడార్ నిర్మాణం పూర్తి అయితే.. ఐటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు రాకపోకలు సాగించే వారికి భారీ ఉపశమనం కలగనుంది. ఈ ప్రాంతాల్లో ఆఫీసులు ఉన్నవారికి.. మెట్రో అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది.

ఎంజీబీఎస్–చాంద్రాయణగుట్ట కారిడార్

ఇక మరో కారిడార్‌లో భాగంగా ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ చేయనున్నారు. 7.5 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ మార్గంలో 6 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి. ఈ మార్గం పూర్తి అయితే పాతబస్తీలో ఉన్న ప్రాంతాలకు కూడా మెరుగైన మెట్రో కనెక్టివిటీ అందుబాటులోకి వస్తుంది.

మియాపూర్–పటాన్‌చెరు కారిడార్

వీటితోపాటు.. మియాపూర్ నుంచి పటాన్‌చెరు వరకు మరో కారిడార్‌ను విస్తరించనున్నారు. 13.4 కిలోమీటర్ల మేర ఉండే ఈ కారిడార్‌లో 10 మెట్రో స్టేషన్లను నిర్మించనున్నారు. ముంబై హైవేపై ఇప్పటికే ఉన్న నాగోల్–మియాపూర్ రెడ్ లైన్ మార్గాన్ని మరింత దూరం విస్తరించనున్నారు.

ఎల్బీ నగర్–హయత్‌నగర్ కారిడార్

ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు రెండో దశ మెట్రో విస్తరణలో భాగంగా మరో కారిడార్ అందుబాటులోకి రానున్నాయి. 7.1 కిలోమీటర్ల మేర నిర్మించనున్న ఈ కారిడార్‌లో 6 స్టేషన్లను నిర్మించనున్నారు. మియాపూర్–ఎల్బీ నగర్ రెడ్ లైన్ మార్గాన్ని మరింత విస్తరించి.. విజయవాడ హైవేపై ఈ ఎల్బీనగర్–హయత్‌నగర్ కారిడార్ ఏర్పాటు కానుంది. ఈ 5 కారిడార్లలో మెట్రో అందుబాటులోకి వస్తే.. రోడ్లపై వాహనాల రద్దీ భారీగా తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ మెట్రో రెండో దశ ప్రాజెక్టు పూర్తయి.. హైదరాబాద్ శివార్ల వరకు కూడా కనెక్టివిటీ జరిగితే.. ఆయా ప్రాంతాల్లో నివసించే మధ్యతరగతి ఉద్యోగులకు భారీగా ప్రయోజనం కలగనుంది.

# ప్రధానపార్టీలకు రెబల్స్ టెన్షన్

అదిలాబాద్, ఫిబ్రవరి 5, మంచిర్యాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు అభ్యర్థుల్లో వేడిని రేకెత్తిస్తున్నాయి. జిల్లాలోని కార్పొరేషన్ తో పాటు నాలుగు మున్సిపాలిటీల్లోని 149 వార్డులకు 1061 మంది అభ్యర్థుల లో 368 మంది విత్ డ్రా కాగా 693 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. మరోవైపు ఇండిపెండెంట్ల రూపంలో ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద ఎక్కువగా ఉండటంతో ఒకింత ఆందోళనకు గురవుతున్నారు. ఓట్లు చీల్చితే ఇతరులకు లబ్ధి చేకూరే అవకాశం ఉండటం తో రాత్రిళ్లు రెబల్స్‌ను బుజ్జగించి తమకు సపో ర్టు చేయమని బతిమిలాడుతున్నారు. జిల్లాలోని మంచిర్యాల కార్పొరేషన్, బెల్లంపల్లి, చెన్నూర్, క్యాతనపల్లి, లక్షెట్టిపేట మున్సి పాలిటీల్లోని 149 స్థానాలకు 1061 మంది అభ్యర్థులు 1177 నామినేషన్లు ఆమోదం పొం దాయి. మంగళ వారం బీ ఫారంల అందజేత, విత్ డ్రాల అనంతరం ప్రధాన పార్టీల నుంచి రెబల్ గా వేసిన అభ్యర్థులు, బీ ఫారంలు ఇవ్వని అభ్యర్థులంతా ఇండిపెండెంట్లుగా బరి లో ఉన్నారు. ఇండిపెండెంట్ల సంఖ్య 135 నుంచి 168 (మంచిర్యాలలో 18 మంది, బెల్లంపల్లిలో 66, చెన్నూర్ లో 38, క్యాతనపల్లిలో 35, లక్షెట్టిపేటలో 11) కి పెరిగింది.ఈ ఎన్నికలలో రెబల్స్ ప్రభావం అధికార పార్టీ అభ్య ర్థులపైన పడే అవకాశం ఎక్కువ ఉండనుందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో కాం గ్రెస్ నుంచి 148 మంది, బీఆర్ఎస్ నుంచి 139 మంది, బీజేపీ నుంచి 132, ఆల్ ఇండియా ఫార్వర్డ్ పార్టీ (ఏఐఎఫ్బీ) నుంచి 28, బీఎస్పీ నుంచి 18, సీపీఐ నుంచి 17, జనసేన పార్టీ నుంచి 16,ఆప్ నుంచి తొమ్మిది, సీపీఎం నుంచి ఆరుగురు, ఏఐఎంఎం నుంచి నలుగురు, ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి ఎనిమిది మంది పోటీ చేస్తుండగా ఇం డిపెండెంట్లు 168 మంది బరిలో నిలబడ్డారు. మంచిర్యాలలో 60 డివిజన్‌లు ఉండగా కేవ లం 18 మంది ఇండిపెండెంట్లుగా పోటీ చేస్తుండగా బెల్లంపల్లిలో అత్యధికంగా 66 మంది, చెన్నూర్‌లో 38, క్యాతనపల్లిలో 35, లక్షెట్టిపేటలో 11 మంది పోటీపడుతున్నారు.మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు 362 మంది నామినేషన్లు వేసి 122 మంది విత్ డ్రా చేసుకోగా 240 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి 59 మంది, బీఆర్ఎస్ నుంచి 58, బీజేపీ నుంచి 58, ఆప్ నుంచి 8 మంది, బీఎస్పీ నుంచి ఏడుగురు, ఏఐఎంఎం నుంచి రెండు, సీపీఎం నుంచి రెండు, ఏఐఎఫ్బీ నుంచి 18, సీపీఐ నుంచి ఒకరు, జనసేన నుంచి నలుగురు, ఇత ర గుర్తింపు పొందిన పార్టీల నుంచి ఐదుగు రు, ఇండిపెండెంట్లు 18 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 34 వార్డులకు 252 మంది అభ్యర్థులు నామినేషన్ వేసి 79 మంది విత్ డ్రా అయ్యారు. ప్రస్తుతం పోటీలో 173 మంది ఉన్నారు. కాంగ్రెస్ నుంచి 34 మంది అభ్యర్థులు, బీఆర్ఎస్ నుంచి 34, బీజేపీ నుంచి 20, బీఎస్పీ నుంచి ఆరుగురు, ఏఐఎంఎం నుంచి ఇద్దరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ) నుంచి ఒకరు, సీపీఐ నుంచి ఆరుగురు, జనసేన నుంచి ఒక్కరు, ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి ముగ్గురు, ఇండిపెండెంట్లు 66 మంది బరిలో ఉండగా చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు 154 మంది అభ్యర్థుల నామినేషన్లు వేయగా 47 మంది ఉపసంహరించుకోవడంతో 107 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.కాంగ్రెస్ నుంచి 18 మంది అభ్యర్థులు, బీఆర్ఎస్ నుం చి 18, బీజేపీ నుంచి 18, బీఎస్పీ నుంచి ఒకరు, సీపీఎం నుంచి ఒకరు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్బీ) నుంచి ఐదుగురు, సీపీఐ నుంచి ముగ్గురు, జనసేన నుంచి నలుగురు, ఆప్ నుంచి ఒకరు, ఇండిపెండెంట్లు 38 మం ది పోటీలో ఉన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు 193 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసి ఇందులో 80 మంది విత్ డ్రా కాగా 113 మంది పోటీలో ఉన్నారు.ఇందులో కాంగ్రెస్ నుంచి 22 మం ది, బీఆర్ఎస్ నుంచి 15, బీజేపీ నుంచి 22, బీఎస్పీ నుంచి ఇద్దరు, ఏఐఎంఎం నుంచి రెండు, సీపీఎం నుంచి ఇద్దరు, ఏఐఎఫ్బీ నుంచి నలుగురు, సీపీఐ నుంచి ఏడుగురు, జనసేన నుంచి నలుగురు, ఇండిపెండెంట్లు 35 మంది అభ్యర్థులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు వంద మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా ఇందులో 40 మంది ఉపసంహరించుకోవడంతో 60 మంది అభ్యర్థులు పోటీపడుతున్నారు.కాంగ్రె స్ నుంచి 15 మంది, బీఆర్ఎస్ నుంచి 14, బీజేపీ నుంచి 14, బీఎస్పీ నుంచి ఇద్దరు, ఏఐఎంఎం నుంచి రెండు, సీపీఎం నుంచి ఒకరు, జనసేన నుంచి ముగ్గురు, ఇండిపెండెంట్లు 11 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

# దొడ్డు బియ్యానికి రాని టెండర్లు...

## గౌడన్లలో 24 లక్షల టన్నులు..
## త్వరలో మరో 12 లక్షల టన్నులు..

హైదరాబాద్, ఫిబ్రవరి 5,దొడ్డుబియ్యం వదిలించుకునేందుకు పౌరసరఫరాల శాఖ మల్లగుల్లాలు పడుతోంది. ఇప్ప టికే మూడేండ్లుగా మూలుగుతున్న 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎలాగైనా వదిలించుకుందామని చూసేంతలో.. మరో 24 లక్షల టన్నుల దొడ్డు బియ్యం క్యూలో ఉన్నాయి. ఇదీ కాకుండా.. వచ్చే ఏప్రిల్‌లో మరో 12 లక్ష ల టన్నుల దొడ్డు బియ్యం రానున్నాయి.. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుంటే.. నష్టం మా ట అటుంచితే.. అసలుకే మోసం వచ్చే పరిస్థితి కనపడుతోంది.దీంతో పౌర సరఫరాల విభా గం ఎలాగైనా ఈ దొడ్డురకం బియ్యం ఇబ్బందులను అధిగమించాలనే ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. తక్కువ నష్టంతో అయినా ఫరవాలేదు.. పూర్తిగా నష్టపోకుండా చూసుకుంటే అదే పదివేలు అనే పరిస్థితి నెలకొంది. దీనిపైనే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్ర ఆలోచన చేస్తున్నారు. అటు ప్రజాధనాన్ని నష్టపోకుండా.. ఇటు సర్కారుకు భారం కాకుం డా.. వీలైనంత తక్కువ నష్టంతో బయటపడే మార్గాలను మంత్రి ఉన్నతాధికారులతో సమాలోచనలు చేస్తున్నారు.గడిచిన మూడేండ్లుగా 1.5 లక్షల టన్నుల దొడ్డు రకం బియ్యం గోదాముల్లో మూలుగుతున్నాయి. ప్రజలకు పూర్తిగా సన్నరకం బియ్యం అందిస్తున్న నేపథ్యంలో.. రాష్ట్రంలోని రైతుల నుంచి సేకరించిన దొడ్డురకం ధాన్యా న్ని మిల్లింగు చేసిన తరువాత.. సెంట్రల్ కోటా కింద ఎఫ్‌సీఐకి బియ్యం ఇచ్చిన తరువాత కూడా 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యం మిగిలాయి. వాస్తవానికి మొత్తం ఖర్చు చూసుకుం టే.. కిలో రూ. 36.50 పైసలు పడింది.అయితే, మూడేండ్ల నుంచి కిరాయి చెల్లించి.. వీటిని గోదాముల్లో రక్షిస్తున్నారు. కొంత మొ త్తం రేషన్ డీలర్ల వద్ద, ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద ఉన్నాయి. మూడేండ్లుగా అలాగే ఉండటంతో ఇందులో సుమారు 15 నుంచి 20 వేల టన్నుల బియ్యం ఇప్పటికే ఎలుకలు, పందికొక్కులు బారినపడి, అలాగే ముక్కిపోయినట్టుగా అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మిగతావికూడా ఎందుకూ పనికిరానివిగా మారకముందే.. ఏదో ఒక ధర కు విక్రయిస్తే.. తక్కువ నష్టంతో బయటపడవచ్చనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం కిలో రూ. 24 చొప్పున టెండర్ పిలిచింది.అయితే దీనికి కూడా ప్రైవేటు వ్యాపారస్తులు స్పందించలేదు. అంత ధర తాము పెట్టలేమని ముందుకు రాలేదు. దీనితో ఇప్పుడు మరో రూ. 2 తగ్గిం చి.. కిలోకు రూ. 22తో టెండర్లు పిలవడానికి ప్రయత్నాలు మొదలెట్టింది. మొత్తంగా చూసుకుంటే.. 1.5 లక్షల టన్నుల బియ్యంను రూ. 22 తో అమ్మివేస్తే (రూ. 36.50 పైసలకు కిలో చొప్పున కొనుగోలు చేశారు) ఎంత లేదన్నా సుమారు రూ. 180 నుంచి రూ. 200 కోట్ల వరకు ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుంది.అయితే, ఈ నష్టం గురించి ఆలోచిస్తూ.. మరిం త జాప్యం చేస్తే.. మొత్తం బియ్యమే పనికిరాకుండాపోయే ప్రమాదం ఉంది. అలా జరిగితే మొత్తం బియ్యాన్ని సముద్రంలో పారబోయాల్సిందే గానీ.. ఎవరు రూపాయికి కూడా కొన రు. దానికంటే.. రూ. 200 కోట్ల నష్టంతోనైనా ఈ బియ్యాన్ని అమ్మివేయడమే లాభదాయకమని ప్రభుత్వం భావిస్తోంది. మూడేండ్ల కిందటి దొడ్డు బియ్యం పరిస్థితి ఇలా ఉంటే.. మరో ప్రమాదం సివిల్ సప్లై శాఖను వేధిస్తోంది. గడిచిన రెండు సీజన్లలోనూ రైతుల పండించిన దొడ్డురకం ధాన్యా న్ని కొనుగోలు చేసిన సివిల్ సప్లై విభాగం.. కేంద్రం కోటా కింద ఎఫ్‌సీఐకి పంపించాల్సిన బియ్యాన్ని పంపించింది. అయినా.. ఒక్కో సీజన్‌లో సుమారు 12 లక్షల టన్నుల దొడ్డు బియ్యం అలాగే ఉన్నాయి. అంటే మొత్తం 24 లక్షల టన్నుల దొడ్డు బియ్యం గోదాముల్లో రెడీగా ఉన్నాయి. వాటి పరిస్థితి ఏంటనే ప్రశ్నకూడా ఉదయిస్తోంది.దీనిగురించి ఆలోచి స్తుండగానే.. ఈ ఏప్రిల్‌లో.. (ఈ రబీ పంట) మరో 12 లక్షల టన్నుల దొడ్డు బియ్యం రానున్నాయి. అంటే.. ఏప్రిల్–మే నాటికి మొత్తం 36 లక్షల టన్నుల దొడ్డు బియ్యం అందుబాటులో ఉండనున్నాయి. మూడేండ్ల కిందటి 1.5 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని వదిలించుకోవ డానికే నానా తంటాలు పడుతున్న పౌరసరఫరాల శాఖ.. రాబోయే నాలుగై దు నెలల్లో 36 లక్షల టన్నుల దొడ్డు బియ్యా న్ని ఏం చేయాలనేది ఇప్పటి నుంచే తొలుస్తున్న ప్రశ్న.ఇప్పటి వరకు పరిస్థితిని పరిశీలిస్తే.. 1.5 లక్షల టన్నుల దొడ్డు బియ్యాన్ని రూ. 22లకే అమ్మితే.. సుమారు రూ. 200 కోట్ల నష్టం వస్తుంది. అదే విధంగా 36 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని కూడా అమ్మితే మొత్తం సుమారు రూ. 7000 కోట్ల నష్టం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రైతుల నుంచి దొడ్డు రకం ధాన్యం కొనుగోలు చేసి, మిల్లింగ్ చేసి, గోదాములకు తరలించే వరకు ఒక్కో కిలోకు రూ. 36.50 పైసలు ఖర్చు అవుతుంది. అవే దొడ్డు బియ్యా న్ని కిలోకు రూ. 22 లకే అమ్మివేస్తే.. ఎంత లేదన్నా సుమారు రూ. 5000 కోట్లు నష్టపోయినట్టే. దీనితోపాటు వడ్డీ నష్టం కూడా సుమారు రూ. 1000 కోట్ల వరకు ఉంటుంది. వీటన్నింటినీ అమ్మకం పూర్తయి కొనుగోలు చేసినవారు తీసుకెళ్లే వరకు గోదాములకు కిరాయి రూపంలో మరో రూ. 350 కోట్ల వరకు ఖర్చవుతుంది. అంటే ఏతావాతా చూసుకుంటే.. మొత్తం సుమారు రూ. 7000 కోట్ల నష్టం వాటిల్లక తప్పని పరిస్థితే కనపడుతోంది. అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండకతప్పదు. ఎందుకంటే.. ఏమాత్రం ఆలస్యం చేసినా.. ఇవన్నీ ముక్కిపోయి.. పనికిరాకుండా పోతే.. మొత్తానికి మొత్తమే మునిగిపోయే పరిస్థితి తలెత్తు తుంది. రూ.7వేల కోట్ల నష్టాన్ని భరిస్తే.. ఇం కో రూ. 7 వేల నుంచి రూ. 8 వేల కోట్లన్నా వస్తాయి. లేదంటే.. మొత్తం సుమారు రూ. 14 వేల నుంచి రూ. 15 వేల కోట్లు మొత్తం మునిగిపోక తప్పదు.ప్రస్తుతం మన రాష్ట్రంతో పాటు.. పక్క రాష్ట్రాల్లో.. సమీప దేశాల్లోనూ దొడ్డు బియ్యానికి డిమాండ్ లేదు. మన రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం సన్నబియ్యమే రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తోంది. ఇక సంక్షేమ హాస్టళ్లలోనూ సరేసరి సన్నబియ్యంతోనే భోజనాలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రైతాంగం సన్న రకం ధాన్యం పండించే దిశగా కొంతమేర మళ్లినప్పటికీ.. పూర్తిగా ఇంకా మరలలేదు. దీనితో ప్రతి సీజన్‌లోనూ వస్తున్న దొడ్డు రకం ధాన్యాన్ని ప్రభుత్వం కొనకతప్పని పరిస్థితి నెలకొంది.సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్‌ను ప్రభుత్వం ఇస్తోంది. దీనితో సుమారు 8 జిల్లాల్లో ఎక్కువ మంది రైతులు సన్నరకం ధాన్యం వైపు మళ్లారు. మిగిలిన జిల్లాల్లోనూ రైతాంగాన్ని దొడ్డు రకం నుంచి సన్నరకం ధాన్యం వైపు మళ్లించాల్సిన అవసరం ఉంది.

ఇలా ప్రతియేటా నష్టపోయేకన్నా.. అసలు రైతాంగానికి అవగా హన కల్పించి.. వారిని దొడ్డు ధాన్యం నుంచి సన్న ధాన్యం దిశగా మళ్లిస్తే అందరికీ మంచిదనే ఆలోచనలో పౌరసరఫ రాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నట్టు సమాచారం.

# తన గానామృతంతో యావత్ భారతీయ సినీరంగాన్నే ఉర్రూతలూగించిన గాయని భారతరత్న లతా మంగేష్కర్

**-నేడు ఆమె వర్ధంతి**

**-30 వేల పాటలు పాడిన ఏకైక గాయనిగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు**

**-భారత ప్రభుత్వం నుండి అన్ని అత్యుత్తమ పురస్కారాలు అందుకున్న అరుదైన గాయకురాలు**



ఆమె పాడితే చాలు కళాభిమానుల గుండెలు పరవళ్లు తొక్కుతాయి... ఆమె గానామృతం యావత్ భారతీయ సినీరంగాన్నే ఉర్రూతలూగించింది. భారతీయ సినిమా చరిత్రలో ఆమె పాడిన ప్రతీ పాటదీ ఒక ప్రత్యేకత. ఆమె జీవితం ఎందరో భావి గాయక, గాయనీమణులకు ఆదర్శం. ఆమె పేరే "లతా మంగేష్కర్". భారతకోకిలగా, గాన సరస్వతిగా అభిమానులు ముద్దుగా పిలుచుకొనే ఆ మేటి గాయని అందర్నీ వదిలి 2022 ఫిబ్రవరి 6 న 92 వయస్సు లో దివికేగింది. 1929 సెప్టెంబరు 28 తేదీన సుప్రసిద్ధ సంగీతకారుడు దీనానాథ్ మంగేష్కర్‌కు పెద్ద కుమార్తెగా జన్మించిన లతా మంగేష్కర్ అయిదవ ఏటనే సంగీతంపై మక్కువను పెంచుకున్నారు. కె.ఎల్ సైగల్ పాటలకుఆమె వీరాభిమాని. పదమూడేళ్ల వయసులో తండ్రి చనిపోయాక.. కుటుంబ పోషణ తన మీద పడడంతో లతా మంగేష్కర్ సినీ రంగంలోకి నటిగా, గాయనిగా ప్రవేశించాల్సి వచ్చింది. 1942లో పహ్లా మంగళ్ గౌర్ అనే చిత్రంలో నటించి, పాటలు కూడా పాడారు. గులాం హైదర్ అనే సంగీత దర్శకుడు లతను తన కన్నబిడ్డగా భావించి, ప్రోత్సహం ఇవ్వడంతో ఆమె మంచి నేపథ్యగాయకురాలిగా పేరు తెచ్చుకుంది. తొలుత జీవన్ యాత్ర, మందిర్ లాంటి సినిమాల్లో పాటలుపాడినా, ఆ తర్వాత అల్బేలా, ఛత్రపతి శివాజీ, అనార్కలి వంటి హిట్ చిత్రాలు లత పాటలను ఎందరో అభిమానులకు చేరవేశాయి. లతా నేపథ్య గాయకురాలిగా కొనసాగుతున్న కాలంలో ఖుర్షీద్, నూర్జహాన్ గాయనిలుగా వెలుగుందుతున్నారు. దేశ విభజన సమయంలో వీరు పాకిస్థాన్ వెళ్లడం.. నేపథ్య సంగీతానికి ప్రాధాన్యత పెరగడం లతా మంగేష్కర్కు కలిసొచ్చింది. తర్వాత మంచి నేపథ్య గాయనిగా పేరు తెచ్చుకున్నారు. సినీ ప్రయాణం ప్రారంభంలోనే లతా.. ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారు. ఓ మరాఠీ చిత్రం కోసం ఆమె పాడిన తొలి పాటను తొలగించారు. ఆ తర్వాత 'మజ్‌బూర్'లోని 'దిల్ మేరా తోడా' పాట పాడారు. ఇది విన్న వారంతా ఆమెను విమర్శించారు. దీనిని సవాలుగా తీసుకున్న ఈమె.. ఉర్దూలో సంగీత శిక్షణ తీసుకున్నారు.అనంతరం 'మహల్' సినిమాలోని ఆయేగా ఆయేగా పాటతో లతాజీ దశ తిరిగింది. వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా చేసింది.భారత ప్రభుత్వం నుండి అన్ని అత్యుత్తమ పురస్కారాలు అందుకున్న అరుదైన గాయకురాలు లతా మంగేష్కర్. ప్రముఖ శాస్త్రీయ గాయకురాలు ఎం.ఎస్. సుబ్బలక్ష్మి తరువాత ఇటువంటి ఘనత సాధించిన విశిష్ట వ్యక్తి ఈమె ఒక్కరే కావటం గమనార్హం.ఈమె 1948 నుండి 1978 వరకు 30,000 పాటలు పాడిన ఏకైక గాయనిగా లత గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో పేరు సంపాదించారు .అలాగే గానకోకిల అనే బిరుదును సొంతం చేసుకున్నారు. ఈమె తెలుగులో సంతానం (నిదురపోరా తమ్ముడా, సుసర్ల దక్షిణామూర్తి), ఆఖరి పోరాటం (తెల్లచీరకు, ఇళయ రాజా) మొదలైన పాటలు పాడారు .టైం మేగజైన్ కవర్ పేజీ స్టోరీగా లతామంగేష్కర్ గురించి వ్యాసాన్ని ప్రచురించి ఆమెను "భారతీయ నేపథ్యగాయకుల రాణి" గా పేర్కొనడం విశేషం.లతాజీ నోట వినిపించని అందమైన రాగం లేదు. ఆమె పాటతో పరవశించని భారతీయ గీతాభిమాని లేదు. భజనలైనా, భక్తి సంకీర్తనలైనా, దేశభక్తి గీతమైనా, ప్రేమ గానమైనా, విషాద రాగమైనా, వియోగ భరిత ఆలాపన అయినా.. లతాజీ పాడిందే పాట. ఆమె నోట వినిపించిందే పాట. అందుకే ఆమె ఇంటి ముంగిట వద్దకే అనేక అవార్డులు నడుచుకుంటూ వచ్చాయి. 1969లో పద్మభూషణ్, 1999లో పద్మవిభూషణ్, 2001లో భారతరత్న పురాస్కారాలతో భారత ప్రభుత్వం ఆమెను సత్కరించింది. ఎన్‌టీఆర్, ఏఎన్నార్, మహారాష్ట్ర భూషణ్ అవార్డులను దక్కించుకున్నారు. రాజ్యసభ సభ్యత్వం ఇచ్చి కేంద్రం సన్మానించింది. భారత ప్రభుత్వం నుండి అన్ని అత్యుత్తమ పురస్కారాలు అందుకున్న అరుదైన గాయకురాలు. ప్రముఖ శాస్త్రీయ గాయకురాలు ఎం.ఎస్. సుబ్బలక్ష్మి తరువాత ఇటువంటి ఘనత సాధించిన విశిష్ట వ్యక్తి ఈమె ఒక్కరే కావటం గమనార్హం.తన గళంతో ఎన్నో అద్భుతాలు సృష్టించి, కోట్లాది మంది అభిమానులను సంపాదించకున్న లతా మంగేష్కర్.. కె.ఎల్ సైగల్ పాటలకు వీరాభిమాని. 1962లో లతా మంగేష్కర్‌పై స్లో పాయిజన్‌ను ప్రయోగించారు. దీనివల్ల ఆమె దాదాపు 3 నెలల పాటు మంచం పట్టారు. ఆ విష ప్రయోగం చేసిందెవరో ఇప్పటికీ తేలలేదు. 2022 ఫిబ్రవరి 6న ముంబై బ్రీచ్ క్యాండీ ఆస్పత్రిలో లతా మంగేష్కర్ కరోనా అనంతర ఆరోగ్య సమస్యలకు చికిత్స పొందుతూ కన్నుమూసారు. చనిపోయేనాటికి ఆమె వయస్సు 92 సంవత్సరాలు.ఆమె జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం రెండు రోజులు 2022 ఫిబ్రవరి 6, 7 తేదీలు సంతాప దినాలను ప్రకటించింది.

# ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు అక్బర్, వినోద్ ల పోరాట స్ఫూర్తిని అభినందించిన వి. శ్రీనివాసరావు

విజయవాడ తిరుపతిలోని మోహన్బాబు యూనివర్సిటీ ఫీజుల దందాపై గళమిప్పి, కిడ్నాప్ కు గురైన ఎస్ఎఫ్ఐ నేతలను విజయవాడ సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసరావు పరామర్శించి, విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం దీనిపై వెంటనే స్పందించి, మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని, యూనివర్సిటీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు.

# సీఎం సభ ఎన్నికల కోడ్ ఉల్లంఘన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

నల్గొండ మిర్యాలగూడలో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సభ పూర్తిగా నీతి మాలిన రాజకీయాలకు నిదర్శనమని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా, శంకుస్థాపనలు చేస్తూ హడావుడి చేశారని ఆరోపించారు. ఇది స్పష్టమైన కోడ్ ఉల్లంఘన అని, దీనిపై ఎన్నికల కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం హోదాలో వచ్చి ఒక్క రూపాయి నిధి కూడా ప్రకటించకుండా, అదే చిల్లర మాటలు, అదే భూతులు మాట్లాడి వెళ్లారని విమర్శించారు. మిర్యాలగూడ సభలో తమ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావుపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి రాజకీయాలు మొత్తం డివర్షన్ పాలిటిక్స్ అని, ప్రజలు ఆయన మాటలను అసహ్యించుకుంటున్నారని జగదీష్ రెడ్డి అన్నారు. డైవర్షన్ చేయడంలో రేవంత్ రెడ్డి దిట్ట అని వ్యాఖ్యానించారు. సీఎం మాటలను ఆహా ఓహో అంటూ వత్తాసు పలుకుతూ కొన్ని మీడియా సంస్థలు వార్తలు రాస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ చరిత్రలో ఇంత చెత్త ముఖ్యమంత్రి ఎవరూ ఉండరని, రేవంత్ రెడ్డి ఓ పనికిరాని సీఎం అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలు వచ్చినప్పుడే రైతు బంధు ఇస్తామని చెప్పడం మోసపూరిత రాజకీయమని ఆరోపించారు. రైతు బంధు అనేది రైతుల హక్కు అని, తప్పనిసరిగా ఇవ్వాల్సిన నిధులను ఇప్పటివరకు మూడు సార్లు ఎగ్గొట్టారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయనే కారణంతోనే మరోసారి రైతులను మభ్యపెట్టేందుకు రైతు బంధు ఇస్తామని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆరోపించారు. ఇవన్నీ మోసపు మాటలేనని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి చెప్పుతో కొట్టినట్టు సమాధానం ఇవ్వాలని ప్రజలకు జగదీష్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సనత్ నగర్ లో ఎమ్మెల్యే తలసాని పర్యటన

సికింద్రాబాద్ ప్రజల అవసరాలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం నా బాధ్యత అని. మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. అన్నారు. గురువారం సనత్ నగర్ డివిజన్ లో పర్యటించి 56.40 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించారు. ముందుగా భగత్ సింగ్ పార్క్ లో 4.90 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్క్ లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం రాఖీ లో 20.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అఅ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. అక్కడి నుండి లింగయ్య నగర్ లోని గౌతమ్ స్కూల్ వద్దకు చేరుకొని అక్కడ 14.20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అఅ రోడ్డు పనులను ప్రారంభించారు. చివరగా అశోక కాలనీలోని పార్క్ వద్ద 16.80 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. 2014 తర్వాతనే సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో వందలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పూర్తి చేయడం జరిగిందని, దీర్ఘకాలిక సమస్యలు అనేకం పరిష్కరించినట్లు తెలిపారు. కాలనీలు, బస్తీలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలను ఒకే విధంగా అభివృద్ధి చేసిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా అన్ని రోడ్లను అభివృద్ధి చేశామని, అవసరమైన ప్రాంతాల్లో నూతన డ్రైనేజీ, వాటర్ లైన్ ల ఏర్పాటు, మరికొన్ని చోట్ల పైప్ లైన్ ల పునరుద్ధరణ వంటి అనేక పనులు చేసినట్లు వివరించారు. నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో తాను పని చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, అమీర్ పేట అఅ సుజాత, అఇ రమేష్, ంఇ జమీర్, వాటర్ వర్క్స్ మేనేజర్ హిందూజా, ఎలెక్ట్రికల్ అఇ సుధాకర్, హార్టికల్చర్ అధికారి సిద్ధు, టౌన్ ప్లానింగ్ ంఅఖ రమేష్, శానిటేషన్ అఇ వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, ఖలీల్, కరుణాకర్ రెడ్డి, రాజేష్ ముదిరాజ్, కొలన్ భూపాల్ రెడ్డి, పీయూష్ గుప్తా, బాలరాజ్, జమీర్, పురుషోత్తం, ఇబ్రహీం, సమి ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16 నుండి 24వ తేదీ వరకు తొండమాన్‌పురం శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు

తిరుపతి, 2026 ఫిబ్రవరి 05 తొండమాన్‌పురం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 16 నుండి 24వ తేదీ వరకు జరుగనున్నాయి. ఫిబ్రవరి 15న సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 16న ఉదయం 9.15 నుండి 9.45 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. రాత్రి 7 గంటలకు శేష వాహన సేవ నిర్వహిస్తారు. ప్రతిరోజూ రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి. ఫిబ్రవరి 17న హంస వాహనం, ఫిబ్రవరి 18న సింహ వాహనం, ఫిబ్రవరి 19న హనుమంత వాహనం, ఫిబ్రవరి 20న సాయంత్రం 5 గంటలకు కల్యాణోత్సవం, రాత్రి గరుడ సేవ అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఫిబ్రవరి 21న గజవాహనం, ఫిబ్రవరి 22న చంద్రప్రభ వాహనం, ఫిబ్రవరి 23న ఉదయం తిరుచ్చి, రాత్రి అశ్వ వాహన సేవలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 24న ఉదయం 9.30 నుండి 11.30 గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు ధ్వజావరోహణం నిర్వహిస్తారు. ఫిబ్రవరి 25న సాయంత్రం 5.30 గంటలకు పుష్పయాగం జరగనుంది.

# మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి డిఎస్పీ వెంకటేశ్వర్లు



మహబూబ్ నగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీల పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ ఎన్నికల సంఘం నిర్దేశించిన ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని మహబూబ్నగర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ప్రచార నిమిత్తం వినియోగించే వాహనాలకు సంబంధించి ముందుగా సంబంధిత మున్సిపల్ కమిషనర్ అనుమతి తీసుకోవాలి. తరువాత డిఎస్పీ కార్యాలయం, మహబూబ్నగర్ లో మైక్ పర్మిషన్, ర్యాలీ పర్మిషన్ మరియు బహిరంగ సభలకు సంబంధించిన అనుమతులు తప్పనిసరిగా పొందాలని ఆయన స్పష్టం చేశారు.

ఎటువంటి అనుమతి లేకుండా వాహనాలు, మైక్లు, ర్యాలీలు లేదా బహిరంగ సభలు నిర్వహించరాదని, అలాగే అభ్యర్థులు ఎవరు కూడా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకూడదని డిఎస్పీ హెచ్చరించారు.ఎవరైనా అభ్యర్థులు లేదా వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లు గుర్తించిన యెడల, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని డిఎస్పీ వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా తెలిపారు. అభ్యర్థులందరూ ఎన్నికలు శాంతియుతంగా, నిబంధనల ప్రకారం జరిగేలా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.

# ఫుడ్ కోర్ట్‌లో అగ్నిప్రమాదం

రంగారెడ్డి హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తా నుంచి బడంగ్‌పేట్ వెళ్లే ప్రధాన రహదారిపై లెనిన్ నగర్‌లో ఉన్న ఫుడ్ కోర్ట్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.స్థానికుల సమాచారం మేరకు మీర్‌పేట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.ఫైర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు.అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఫుడ్ కోర్ట్ మూసివుండటంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అగ్నిప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# హుస్నాబాద్ 5 వ వార్డులో మంత్రి పొన్నం ప్రచారం



హుస్నాబాద్ మున్సిపాలిటీ 5 వ వార్డు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొలిశెట్టి రాజు కు మద్దతుగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీ ర్యాలీతో స్థానిక కార్యకర్తలు నాయకులతో కలిసి గడపగడప కు వెళ్తూ మహిళలు, వృద్ధులు, ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినీ భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గడపగడప కు ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తు ప్రచారం చేసారు. హుస్నాబాద్ పట్టణంను ప్రత్యేక ప్రణాళిక ద్వారా అభివృద్ధి చేస్తున్నామని 20 స్థానాలు గెలిపిస్తే తనకు మరింత ప్రోత్సాహాన్నిస్తే అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతామని అన్నారు.

# ఆదాయ,ఖర్చులు కాదు భక్తుల మనోభావాలు మాకు ముఖ్యం మంత్రి ఆనం

పల్నాడు కోటప్పకొండలో మంత్రులు ఆనం రామ నారాయణరెడ్డి,గొట్టిపాటి రవి పర్యటించారు. త్రికోటేశ్వరుణ్ణి దర్శించుకున్నారు. రాబోయే మహా శివరాత్రి ఏర్పాట్లపై అధికారులతో మంత్రులు ఆనం,గొట్టిపాటి సమీక్ష సమావేశం నిర్వహించారు.

తిరుణాల్లకి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రులు ఆనం,గొట్టిపాటి ఆదేశాలు జారి చేసారు.

మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ రాబోయే త్రికోటేశ్వర తిరుణాల్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం. శివరాత్రి రోజున కొండకి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి. కూటమి ప్రభుత్వ హయాంలో ఏ పండుగ అయినా సామాన్య భక్తులకే పెద్దపీట. రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ఇక ఆన్లైన్ టిక్కెట్ జారీ చేస్తాం. కోటప్పకొండలో కూడా త్వరలో ఆన్లైన్లో టిక్కెట్లను జారీ చేయబోతున్నాం. కోటప్పకొండ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఏర్పాట్లు చేశామని అన్నారు.

ఆదాయ,ఖర్చులు కాదు భక్తుల మనోభావాలు మాకు ముఖ్యం. విజయవాడ దుర్గగుడిలో గత ఏడాది నుంచి క్యూ లైన్ లో వచ్చే భక్తులకు ఉచితంగా ఒక లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నాం. ఈ ఏడాది నుండి శ్రీశైలం, శ్రీ కాళహస్తి,కోటప్పకొండలో కొత్తగా అమలు చేయబోతున్నాం. కోటప్పకొండ గిరి ప్రదక్షిణ కోసం కొత్త రోడ్డుని..త్వరలోనే నిర్మాణం అయ్యేలా చర్యలు తీసుకుంటానీ. ప్రభుత్వం నుండి తీసుకున్న కోటప్పకొండ పాత బకాయిలు మొత్తం మాఫీ చేస్తున్నాం. ఈ ఏడాది కోటప్పకొండ తిరుణాల్ల కోసం ప్రభుత్వం నుండి 30 లక్షల నిధులు మంజూరు చేశామన్నారు.

# తిరుమల లడ్డులో కల్తీ చేసి క్షమించరాని నేరం చేశారు

పల్నాడు నరసరావుపేటలో జనసేన నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.నరసరావుపేట జనసేన ఇంచార్జి జిలాని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతిని భ్రష్టు పట్టించారు. వైసీపీ పెద్దలు తిరుపతిని కేవలం ఆదాయ వనరుగా మాత్రమే చూశారు. పాలు,పెరుగు,వెన్న లేకుండా నెయ్యి ఎలా వచ్చిందో వైసీపీ పెద్దలు సమాధానం చెప్పాలి. తిరుపతి లడ్డులో కల్తీ నెయ్యి కలిపి వైసీపీ నేతలు చేయరాని తప్పు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వర స్వామి తప్పు చేసిన ఎవర్ని వదలడు. స్వామి సేవ ఒక మహాభాగ్యంగా భావించి చేయాలి,అందులో కూడా అవినీతి వైసీపీకే సాధ్యం అయింది. తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని హిందువులు భావిస్తున్నారు. కెమికల్స్ కలిపి నెయ్యి తయారు చేయడం సిగ్గుచేటు.తిరుమల లడ్డులో కల్తీ చేసి క్షమించరాని నేరం చేశారని ఆరోపించారు.

# శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి, 2026 ఫిబ్రవరి 05 శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఫిబ్రవరి 8 నుండి 16వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో గురువారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా గురువారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహించారు. ఉదయం 6.30 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర మిశ్రమాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. ఉదయం 11 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతించారు.

పరదాలు విరాళం :

తిరుపతికి చెందిన మణి రెండు పరదాలు, రెండు కురాళాలు ఆలయానికి విరాళంగా అందించారు. రానున్న బ్రహ్మోత్సవాల్లో వీటిని వినియోగించనున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేకశ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, విజివో గిరిధర్, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్ బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు ధనశేఖర్, మునికుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల నిరసన

సికింద్రాబాద్ న్యాయవాది స్వప్న హత్యకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలపాలని తెలంగాణ బార్ అసోసియేషన్ల సమాఖ్య పిలుపు మేరకు సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించారు. కోర్టు ఆవరణలో నిరసన తెలిపారు. స్వప్న హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు.

## నేనే కాదు మరో ఆరుగురు అమ్మాయిలతో కూడా? ఎమ్మెల్యే శ్రీధర్ ఎపిసోడ్లో వీణ

తిరుపతి నేనే కాదు.. మరో ఆరుగురు అమ్మాయిలతో కూడా.. ఎమ్మెల్యే శ్రీధర్ ఎపిసోడ్లో వీణ ఊహించని ట్విస్ట్ ఇచ్చింది. అరవ శ్రీధర్కు తనతోనే కాదు, మరో ఆరుగురు అమ్మాయిలతో సంబంధం ఉందని ఆరోపించింది. అసలు 25కోట్లు తాను అడగలేదని, అసలా వాయిస్సే తనది కాదంటూ వీణ పేర్కొన్నారు. అసలు మొత్తం ఎపిసోడ్ ను ఒక మహిళ, పురుషుడికి సంబంధించిన అంశంగానే చూడాలని,రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదంటుంది.

## బార్ లైసెన్సు ఎంపిక

విశాఖపట్నం డివిజన్ పరిధిలోని నోటిఫైడ్ బార్ అండ్ రెస్టారెంట్లకు సంబంధించిన లైసెన్సుల ఎంపిక ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శక తతో నిర్వహించారు.లాటరీ ప్రక్రి యను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి స్వయంగా పర్యవేక్షించా రు. డివిజన్ పరిధిలో మొత్తం 52 నోటిఫైడ్ బార్లకు గాను 27 బార్లకు దరఖాస్తులు అందాయని వాటిలో మూడు బార్లకు ఒకటి కంటే ఎక్కు వ దరఖాస్తులు రాగా, మిగిలిన బార్లకు సింగిల్ అప్లికెంట్లు మాత్ర మే ఉన్నట్లు జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. బహుల దరఖా స్తులు వచ్చిన బార్లకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడంతో పాటు, ప్రతి బార్కు ఆర్1, ఆర్2 రిజర్వ్ అభ్యర్థులను కూడా ఖరారు చేశామన్నారు. డ్రాలో ఎంపికైన అభ్యర్థులు 18.5 లక్షల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.డిపాజిట్ చెల్లిం చిన వెంటనే ప్రొవిజనల్ లైసెన్స్ జారీ చేసి, తక్షణమే వ్యాపార కార్యకలాపాలకు అనుమతి ఇస్తామని స్పష్టం చేశారు. పూర్తి లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాల లో చెల్లించే వెసులుబాటు కల్పిం చగా, రెండు, మూడో సంవత్సరా ల్లో లైసెన్స్ ఫీజుపై ఏటా 10 శాతం పెంపు ఉంటుందని పేర్కొన్నారు. లైసెన్స్ పొందిన వారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, చట్టాలకు కట్టుబడి, నిర్ణీత ప్రాంగణాల్లోనే వ్యాపారం నిర్వహించాల్సి ఉం టుందన్నారు. విక్రయాలు, నిబంధ నల అమలుపై నిశిత పర్యవేక్షణ చేపడతామని, ఉల్లంఘనలు జరిగితే కఠినమైన శాఖాపరమైన చర్యలు తప్పవని జేసీ ఈ సందర్భంగా హెచ్చరించా రు.

## పెద్ద దళూరు అడవిలో ఎదురుకాల్పులు

బీజాపూర్ గురువారం ఉదయం భద్రతా దళాలు, నక్సలైట్ల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఎన్కౌంటర్ లో నక్సలైట్ కమాండర్ ఉధమ్ సింగ్ మృతి చెందినట్లు వార్తలు వచ్చాయి. డీఆర్జీ, సీఆర్పీ కోబ్రా సైనికులతో ఎదురుకాల్పులు కొనసాగాయి. పెద్దగళూరు అడవిలో ఎన్కౌంటర్ జరిగినట్లు సమాచారం. సంఘటన స్థలం నుండి ఆటోమేటిక్ ఏకే -47 రైఫిల్ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

**దుర్గమ్మను దర్శించుకున్న నీతి ఆయోగ్ సీఈవో**

విజయవాడ నీతి ఆయోగ్ (ఔమిఎ ంజీఎనీణ) సీఈఓ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం విజయవాడ లోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆయన వెంట ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి షా ఉన్నారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ శీనానాయక్ దర్శనానికి సంబంధించి ఏర్పాట్లు చేశారు. సీఈఓ బి.వి.ఆర్. సుబ్రహ్మణ్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు.దర్శనానంతరం వేద పండితులు ఆయనకు అమ్మవారి వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు ఆయనను అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించి, అమ్మవారి ఫోటో మరియు ప్రసాదాలను అందజేశారు.

# వివిధ జాగృతి అధ్యాయన కమిటీలతో కవిత భేటి



హైదరాబాద్ గురువారం రెండో రోజు తెలంగాణ జాగృతి అధ్యయన కమిటీలతో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమావేశం అయ్యారు. గురువారం బీసీ, యూత్, రెవెన్యూ రిఫార్మ్స్, కల్చరల్ కమిటీలతో సమావేశం అయ్యారు.

మొదటి రోజు (బుధవారం) తెలంగాణ ఉద్యమకారులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ కమిటీలతో సమావేశం పూర్తి అయింది.

తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సబ్బండ వర్గాల వికాసం, సామాజిక తెలంగాణ సాధన కోసం 50 అధ్యయన కమిటీలను తెలంగాణ జాగృతి ఏర్పాటు చేసింది. కమిటీల నివేదికలతో పాటు వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు, నిపుణుల సూచనలతో రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన బ్లూ ప్రింట్ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సిద్ధం చేస్తున్నారు.

# ఓటు అమ్ముకొనేది, కుదవ పెట్టేది కాదు ఈటల



మేడ్చల్ ఈటల రాజేందర్ గారు మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కేశవరంలో..మంగ నరేందర్ గౌడ్, సత్యనారాయణ ఇద్దరు అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించండి అని మీ చేతుల్లో పెట్టడానికి మేము వచ్చామని అన్నారు.

నన్ను మీరు గెలిపించి సంవత్సరన్నర అయింది. నా దగ్గరికి ఎవరు వచ్చినా అడుక్కున్నట్టు రావద్దు. హక్కు దారులుగా రావాలని చెప్పాను. ఇది మీ ఇల్లు మీ ఆఫీస్ అని చెప్పాను. సద్ది తిన్న రేవును తలిచే జాతి తెలంగాణ జాతి. నాయకున్ని ఎన్నుకునేది సేవ చేయడానికి తప్ప వ్యాపారం చేయడానికి కాదు. కౌన్సిలర్ ఎమ్మెల్యే ఎంపీ పదవి ఏదైనా మీ ఓట్లకు పుట్టింది. రాజకీయ నాయకులు సేవకులుగా ఉండాలి తప్ప వ్యాపారాలుగా ఉండకూడదు. సేవ చేసేవాడు డబ్బులు ఇవ్వడు వ్యాపారం చేసేవాడు మాత్రమే ఇస్తాడు. డబ్బులు ఇచ్చిన వాడికి మళ్లీ డబ్బులు సంపాదించుకోవాలని యావ ఉంటుంది తప్ప పేదలకు సేవ చేయాలనే తపన ఉండదు. మన ఓటు అమ్ముకొనేది, కుదవ పెట్టేది కాదని అన్నారు.

భారతీయ జనతా పార్టీ ఇల్లు ఇప్పిచ్చిన పార్టీ తప్ప పేదల ఇళ్లను గుంజుకున్న పార్టీ కాదు. వాజ్పేయి నగర్, బద్దం బాలరెడ్డి నగర్, అద్వానీ నగర్ ఇవన్నీ భారతీయ జనతా పార్టీ నాయకత్వం పేదలకు ఇల్లు ఇప్పించింది కాబట్టి వారు ప్రేమతో పెట్టుకున్న పేర్లు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం పేదల స్థలాలను గుంజుకుంటున్నారు, ఇళ్లను కూలగొడుతున్నారు. వారి ఆగడాలను అడ్డుకుంది భారతీయ జనతా పార్టీ, ఆ పార్టీ నేతగా మీ ఈటల రాజేందర్ అని గుర్తుపెట్టుకోండి. మీకు చేతనైతే చెప్పిన హామీలను నెరవేర్చండి. అంతే తప్ప పేదల ఉసురు పోసుకోవద్దనీ రేవంత్ రెడ్డికి హెచ్చరించారు.

నన్ను కోసిన రూపాయి లేదని స్వయంగా ఒక ముఖ్యమంత్రి అంటాడా ? సబ్బు బిళ్ళకొన్నా, అగ్గిపెట్టె కొన్నా మనం కట్టే టాక్స్ పైసలతోనే మనకు పథకాల అందిస్తున్నారు తప్ప వారి ఇంటి నుంచి ఇవ్వడం లేదు.

ఒక్క లిక్కర్ మీదనే 50 వేల కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. ప్రభుత్వం పెన్షన్ కోసం ఇచ్చే డబ్బులు 12 వేల కోట్లు. ఇవన్నీ చూశాక కూడా కాంగ్రెస్ కి ఓటు వేస్తారా. ? బీఆర్ఎస్ ను ఎందుకు ఓడించినం..ఆయనేదో తెలంగాణ కు మంచి చేస్తారని అనుకుంటే... తన కుటుంబం తన సంపాదన.. తానొక రాజు లెక్క, చక్రవర్తి లెక్క ఉన్నారని బొందపెట్టాము. మళ్ళీ ఆ పార్టీకి ఓటు ఎలా వేస్తాం

రాబోయే కాలమంతా నరేంద్ర మోడీ దే..మన సంస్కృతి, సాంప్రదాయాలు, విశ్వాసాలు, దేవాలయాలు, భారతజాతి కీర్తి పతాక, పేదల కడుపు ఆలోచించేవారు నరేంద్ర మోడీ. మనం తింటున్న ఐదు కేజీల బియ్యం నరేంద్ర మోడీ అందిస్తున్నారు మున్సిపాలిటీలకు కూడా డబ్బులు ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే కాబట్టి బిజెపి అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి చేసే బాధ్యత మేము తీసుకుంటామని అన్నారు.

# బీజేపీకి గెలిపించిన వెంటనే రూ.500 కోట్లు తెస్తా

**మా చొరవతోనే పంచాయతీలకు రూ.250 కోట్లు విడుదలైనయ్**

**రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు ఇచ్చింది గాడిద గుడ్డే**

**కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీలకు వరదలా నిధులు తీసుకొస్తా**

**హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులిచ్చింది**

**మున్సిపల్ పీఠం అప్పగించిన వెంటనే హుజూరాబాద్ లో స్టేడియం నిర్మించే బాధ్యత నాది**

**సీఎస్సార్, ఎంపీ లాడ్స్ నిధులతో సౌకర్యాలు కల్పిస్తామినీ ట్యాంక్ పనులు పూర్తి చేయిస్తా**

**హుజూరాబాద్ రూపురేఖలు మారుస్తా**

హుజూరాబాద్ బీజేపీ అభ్యర్థులతో ప్రతిజ&ఝ చేయించిన కేంద్ర మంత్రిమున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే రాష్ట్రానికి రూ.500 కోట్ల నిధులు తీసుకొస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలైనందున కేంద్రం తాజాగా రూ.259 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తాను చొరవ తీసుకోవడంవల్లే నిధులు విడుదలయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలకు గాడిద గుడ్డు మాత్రమే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. తమకు మోసపు మాటలు చెప్పడం చేతకాదని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా దొంగ హామీలు ఇవ్వలేమని చెప్పారు. మాట ఇచ్చామంటే తప్పకుండా నెరవేర్చి తీరుతామని అన్నారు. హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే ఢిల్లీకి పోయి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి హుజూరాబాద్ పట్టణం రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. హుజూరాబాద్ లో మినీ స్టేడియం నిర్మాణం కోసం కేంద్రం నుండి నిధులు తీసుకొచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు కల్పించడంవల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. ఎన్నికలైన వెంటనే స్టేడియం నిర్మాణం పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటానని, ఎవరు అడ్డు వస్తారో చూస్తానని అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు హుజూరాబాద్ పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, ఎన్నికల ఇంఛార్జ్ ఎర్రం మహేశ్ సహా స్థానిక నేతలంతా సభకు హాజరయ్యారు.


# రేవంత్ ఒక జాతిని టార్గెట్ చేస్తున్నారు కవిత

హైదరాబాద్ రాజకీయంగా ఎదుర్కొలేకం వెలమ జాతిని సీఎం రేవంత్ టార్గెట్ చేశారు.అన్ని మర్యాదాలు అతిక్రమించి సీఎం మట్లాడటం సరైన పద్ధతి కాదు. జగిత్యాల ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వటమంటే రాజ్యాంగాన్ని అవమానించటమేనని జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు.

సంజయ్ కి నీతి, నిజాయితీ ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని అన్నారు.సీఎంగా ప్రమాణం చేసినప్పుడు ఏ బేధభావం లేకుండా అందరినీ గౌరవిస్తానని ప్రమాణం చేశారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ప్రజలకు మాటిచ్చారు. కానీ అవన్నీ మరిచి పోయి ఒక జాతిని టార్గెట్ చేయటం సరికాదు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేకనే ఇలా ఒక జాతిపై విషం చిమ్ముతున్నారు. సీఎం తప్పకుండా ఇలాంటి వైఖరిని మార్చుకోవాల్సి ఉంది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోనే ఆయన కాంగ్రెస్ లో చేరిన విషయం ప్రజలందరికీ తెలుసు. గాంధీ భవన్ లో అఫిషీయల్ గా మీటింగ్ లకు హాజరవుతున్నారని అన్నారు.జగిత్యాలలో మున్సిపల్ అభ్యర్థులకు 30 మందికి కాంగ్రెస్ భీ ఫామ్ లు కూడా ఇచ్చారు. అలాంటి వ్యక్తికి స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వటం సరికాదు. రాజ్యాంగ పరంగా ఉన్న హక్కులను ఒక్కొక్కటి గా తుంగలో తొక్కటం...భవిష్యత్ తరాలకు మంచిది కాదు.వెంటనే స్పీకర్ తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నానని అన్నారు..

# నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి రోడ్ షో

## రోడ్ షో కు ప్రజల్లోంచి విశేష ఆదరణ



నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా నల్లగొండ పట్టణంలో జరిగిన రోడ్ షో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.పానగల్లు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద రోడ్ షో లో ప్రసంగించారుమంత్రి మాట్లాడుతూ మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే నాయకులనే కార్పొరేటర్ అభ్యర్థులుగా పెట్టిన. కార్పొరేషన్ ఎన్నిక పేద ప్రజలకు మంచి చేసే ఎన్నికలు. ఇప్పుడు గెలిచే కార్పొరేటర్లు మీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారు. గత ప్రభుత్వం ఈ ప్రాంతంలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదు. పేదవాని ఆత్మగౌరవం సొంతిల్లు ఇవ్వలేదు. ఆడబిడ్డలకు కిటికీలకు అడ్డు కట్టుకునే చీరలు ఇచ్చారని అన్నారు.

ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రేషన్ కార్డుల,సన్నబియ్యం,ఇందిరమ్మ ఇండ్లు, చీరలు ఇస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం.ఇందిరమ్మ ఇంటికి 5లక్షల చొప్పున ఇస్తున్నాం...ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పేదవారికి సొంతిల్లు నిర్మిస్తా. 5సార్లు ఎమ్మెల్యేగా,ఒకసారిఎంపీగా,రెండు సార్లు మంత్రిగా మీకు సేవ చేసుకునే భాగ్యం కల్పించారు. రాష్ట్రంలోనే ముఖ్య నాయకునిగా నన్ను నిలబెట్టారని అన్నారు. మీరు చూపెడుతున్న ప్రేమకు జీవితాంతం రుణపడి ఉంటా...మీకు ఎంత చేసినా తక్కువ. నా ఇష్ట దైవం వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతున్న...మిమ్మల్ని ఎప్పుడూ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా. 48కి 48 డివిజన్ల కాంగ్రెస్ కార్పొరేటర్లు గెలిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడిగి ఎక్కువ నిధులు తెస్తా. మీ దీవెనతో నన్ను ఇంకా బలవంతుణ్ణి చేస్తారని ఆశిస్తున్న. హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు..

# గోదావరి మహా పుష్కరాల నాటికి విద్యుత్ శాఖ పనులు పూర్తి కావాలి: మంత్రి గొట్టిపాటి రవి కుమార్



రాజమండ్రి: గోదావరి మహా పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో అమలవుతున్న విద్యుత్ శాఖకు సంబంధించిన పనులు పూర్తి చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖకు సంబంధించిన మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. గురువారం నాడు తూర్పు గోదావరి జిల్లా పర్యటన లో భాగంగా రాజమండ్రిలోని ఓ ప్రైవేటు అతిథి గృహంలో జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్... పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి సమగ్ర ఏర్పాట్లు పూర్తి చేయాలని,



అవసరమైన చోట అదనపు సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లను ముందుగానే సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. అఖండ గోదావరి పుష్కరాల కోసం సబ్‌స్టేషన్ల స్థలాల గుర్తింపు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని భూములను ముందుగానే 'ఇయర్ మార్క్' చేయాలని తెలిపారు.ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద జిల్లాలో చేపడుతున్న విద్యుత్ పునర్ వ్యవస్థీకరణ పనులను వేగవంతం చేయాలని, 2026 మార్చి నాటికి ఏపీ ట్రాన్స్‌కో పరిధిలోని సబ్‌స్టేషన్ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని అధికారులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. జిల్లాలో ప్రతిపాదిత 17 సబ్‌స్టేషన్లకు సంబంధించిన డీపీఆర్‌లపై వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. సూర్యఘర్ కార్యక్రమం కింద ఎస్సీ, ఎస్టీలకు పంపిణీ చేస్తున్న సోలార్ పరికరాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అలాగే సబ్‌స్టేషన్ల నిర్మాణంలో లేదా ఇతర విద్యుత్ పనుల్లో సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను మంత్రి గొట్టిపాటి సూచించారు. జిల్లాలో నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా పనిచేయాలని, పుష్కరాల సమయంలో విద్యుత్ శాఖ సమన్వయంతో ముందస్తు కార్యాచరణ ఉండాలని మంత్రి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతోంది ఎంపీ వద్దిరాజు



కొత్తగూడెం కాంగ్రెస్ సర్కార్ పనితీరుపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో అన్ని రంగాలలో రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందగా, కాంగ్రెస్ ప్రభుత్వంలో అధోగతి పాలవుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.ఎంపీ రవిచంద్ర గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొత్తగూడెంలోని 10వ డివిజన్ బూడిదగడ్డ,58వ డివిజన్ హనుమాన్ బస్తీ,25వ డివిజన్ ఏ పవర్ హౌస్ బస్తీలలో విస్తృత ప్రచారం జరిపారు.ఎంపీ రవిచంద్ర మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మీ,మాజీ వైస్ ఛైర్మన్ వేల్పుల దామోదర్, అభ్యర్థులు వేల్పుల వీరమ్మ, ఏమునూరి శివకృష్ణ, వేముల ప్రసాద్ బాబు, నాయకులు కొట్టి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, నవతన్ తదితరులతో కాలినడకన వీధివీధి తిరిగి ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చాల్సిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పలుచోట్ల ప్రజలను ఉద్దేశించి ఉత్తేజిత ప్రసంగం చేశారు, విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలకులు అభివృద్ధి,ప్రజా సంక్షేమానికి పూర్తిగా మర్చిపోయారని,ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఆందోళన చెందారు.రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన సాగుతున్నదని,ఇది కేసుల,పోలీసుల ప్రభుత్వం ఆయన వ్యాఖ్యానించారు.అక్రమ కేసుల బనాయింపు,విచారణలు బెదిరింపులు, అదిరింపులు, వేధింపులు, అరెస్టులకు భయపడబోమని,ప్రజలకు కొండంత అండగా కేసీఆర్ ఉన్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ అని, పాలకుల పనితీరును ప్రజలు నిశితంగా గమనిస్తున్నారన్న విషయాన్ని డీజీపీ శివధర్ రెడ్డి గుర్తించుకుంటే మంచిదన్నారు.ప్రజలు కేసీఆర్ రెండేళ్ల పాలనను, రేవంత్ రెడ్డి రెండేళ్ల ప్రభుత్వాన్ని పోల్చి చూస్తున్నారని,వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు భంగపాటు తప్పదని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.కాలినడకన సుమారు 6 కిలోమీటర్ల వరకు కొనసాగిన ప్రచార కార్యక్రమంలో వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు గులాబీ జెండాలు చేబూని, కండువాలు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","కారు గుర్తుకే మన ఓటు","గెలిపిద్ధాం గెలిపిద్ధాం కారు గుర్తుకు ఓటేసి గెలిపిద్ధామంటూ"పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.తమ తమ డివిజన్లలో ప్రచారం కోసం విచ్చేసిన మునిసిపల్ ఎన్నికల ఇంఛార్జి, ఎంపీ రవిచంద్రకు మహిళలు హారతులిచ్చి,బొట్టు పెట్టి స్వాగతం పలికారు, అభ్యర్థులు శాలువాలు కప్పి సత్కరించారు.

## మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సనా గారి కొండల్ రెడ్డిఆధ్వర్యంలో పంచలింగాల్ నాయకులు వికారాబాద్ లొ ప్రచారం




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 5 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** వికారాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామం నుండి వికారాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గారి కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున వికారాబాద్ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పంచలింగాల్ నాయకులు వికారాబాద్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన్నగారి కొండల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు వికారాబాద్ జిల్లా కేంద్రంలో అనేక పర్యాటక కేంద్రాలు ఆరాధకరమైన అందమైన పట్టణంగా తీర్చిదిద్దా లన్నదే కాంగ్రెస్ లక్ష్యమని ప్రజల క్షేమం కోసం ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీలో ప్రజలే పాలకులని ప్రజల కోసం పనిచేసే పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వమని వికారాబాద్ పట్టణ ప్రజలు గడ్డం అనన్యను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సన్నగారి కొండల్ రెడ్డి తెలిపారు ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు నూతన సర్పంచులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న టు తెలిపారు

## నేను మీ స్థానిక వార్డు బిడ్డను ఆశీర్వదించండి
## 15 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మొహమ్మద్ యూనుస్



**జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 5(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**జహీరాబాద్/ పట్టణంలోని 15వ వార్డులో భారీ జనసంద్రోహంతో గడప గడప తిరుగుతూ ప్రతి ఓటరును ఆకర్షిస్తూ కరపత్రాన్ని పంచుతూ 15 వ వార్డు అభ్యర్థి మొహమ్మద్ యూనుస్, కాంగ్రెస్ పార్టీ, హస్తం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని ఓటరు మహాశయులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 15 వ వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో స్వచ్ఛందంగా మహిళలు అభిమానులు, శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధి సంక్షేమం కొరకు ఆశీర్వదించండి

### అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి
### గడ్డం అనన్య,ను చైర్మన్గా చేద్దాం వికారాబాద్ ను అభివృద్ధి చేద్దాం



వికారాబాద్, అభివృద్ధి సంక్షేమం కొరకు చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని శివరాం నగర్ కాలనీ 32వ వార్డులోని ప్రజలను బాదాం అనురాధ అశోక్ కుమార్ కోరారు. గురువారం వార్డులోని ప్రతి గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు.

ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తు అయిన 'చేతి గుర్తు' కు ఓటు వేసి అనురాధ అశోక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

ప్రచారంలో భాగంగా వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధిస్తే వార్డు అభివృద్ధికి పెద్దపీట వేస్తారని హామీ ఇచ్చారు. కాలనీలో ఏ సమస్యలు ఉన్నా పరిష్కారానికి ముందుండి పరిష్కరిస్తానన్నారు. కాలనీలో డ్రైనేజ్ మురిగినీరు వంటి తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కరిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ప్రజలు అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని, అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమ నీ పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు గూడెం రాములు యాదవ్, మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్, జిల్లా నాయకులు యు రవీందర్, బ్లాక్ టు కృష్ణారెడ్డి,మర్పల్లి మండల నాయకులు మర్పల్లి సర్పంచ్ రామేశ్వర్, పట్లూర్ సర్పంచ్ పరుశురాం ,రాచన్న , మాజీ ఎంపిటిసిరాజు,మహేష్, మాజీ సర్పంచ్ రషీద్, మహమ్మద్ గౌసో ద్దీన్, మహమ్మద్ సలీమో ద్దీన్ , గోపాల్,వార్డు నెంబర్,నందు ప్రకాష్,బట్టు యాదయ్య మన్నే పాండు, పసుల సురేష్, మారుతి,సురేష్ స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రచార కార్యక్రమంలోపాల్గొన్నారు.



## ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ 'ఆయినా' ఫోటోగ్రఫీ క్లబ్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ వర్క్‌షాప్ నిర్వహణ




**ఫిబ్రవరి 05 హైదరాబాద్ (ప్రజాబలం ప్రతినిధి)** ఐసీఎఫ్ఏఐ లా స్కూల్‌కు చెందిన 'ఆయినా' ఫోటోగ్రఫీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థుల సృజనాత్మక మరియు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఒకరోజు ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌ను ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. ఆర్. రవిశేఖర్ రాజు, స్టూడెంట్ ఆక్టివిటీస్ అసిస్టెంట్ డీన్ డా. ఏ. అరుణ్ కుమార్, ప్రొఫెసర్ రేఖా రాజు జైన్, ప్రొఫెసర్ నారాయణరావు బట్టు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మరియు వనరుల వ్యక్తిగా ప్రఖ్యాత మైక్రో ఫోటోగ్రఫీ నిపుణుడు శ్రీ పీటేరి ప్రశాంత్ పాల్గొన్నారు.

సభను ఉద్దేశించి మాట్లాడిన ప్రొఫెసర్ డా. ఆర్. రవిశేఖర్ రాజు సృజనాత్మక విద్య ప్రాధాన్యతను వివరించి, ఫోటోగ్రఫీని సామాజిక అవగాహన మరియు వృత్తిపరమైన అభివృద్ధికి ఉపయోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. డా. ఏ. అరుణ్ కుమార్ "ఫోటోగ్రఫీ అనేది మాటలేని వారి స్వరం" అని పేర్కొంటూ, సామాజిక వాస్తవాలను మరియు మానవ భావోద్వేగాలను వ్యక్తపరచడంలో దీని పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రొఫెసర్ రేఖా రాజు జైన్ నేర విచారణలలో మరియు పరిశోధనాత్మక జర్నలిజంలో ఫోటోగ్రఫీ ప్రాధాన్యతను వివరించారు. ప్రొఫెసర్ నారాయణరావు బట్టు ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో అవగాహన పెంపొందించి, సృజనాత్మక మరియు వృత్తిపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని అన్నారు.

శ్రీ పీటేరి ప్రశాంత్ ఫోటోగ్రఫీ రంగంలో తన అనుభవాలను పంచుకొని, విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందించారు. కెమెరా లెన్స్‌లు, ఫోకల్ లెంగ్త్, లైటింగ్, ఫ్రేమింగ్, కంపోజిషన్ వంటి సాంకేతిక అంశాలను వివరించారు. ఈ సెషన్ ఎంతో ఇంటరాక్టివ్‌గా, సమాచారం పరంగా ఉపయోగకరంగా ఉండి, విద్యార్థులను ఫోటోగ్రఫీని వృత్తిగా మరియు శక్తివంతమైన కమ్యూనికేషన్ మాధ్యమంగా చూడడానికి ప్రేరేపించింది.

ఈ కార్యక్రమానికి కానన్ కంపెనీ 15 ప్రొఫెషనల్ కెమెరాలను ప్రాక్టికల్ శిక్షణ కోసం స్పాన్సర్ చేయడం ద్వారా పాల్గొన్నవారికి మెరుగైన అభ్యాస అనుభవాన్ని అందించింది.

ఈ వర్క్‌షాప్‌కు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీ ఫుర్ఖాన్, శ్రీ గౌరీ శంకర్, ఫోటోగ్రఫీ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. కె. రాకేష్‌తో పాటు ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమం ముగింపులో డా. కె. రాకేష్ ధన్యవాద ప్రసంగం చేసి, ఈ వర్క్‌షాప్‌ను ఘనవిజయంగా నిర్వహించడంలో సహకరించిన యాజమాన్యానికి, అతిథులకు, స్పాన్సర్లకు మరియు పాల్గొన్నవారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇలాంటి అకడమిక్ మరియు సహపాఠ్య కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు మరియు వృత్తిపరమైన ప్రతిభను పెంపొందించేందుకు 'ఆయినా' ఫోటోగ్రఫీ క్లబ్ నిరంతరం కృషి చేస్తోంది.

## ప్రశాంత వాతావరణంలో మున్సిపాలిటి ఎన్నికల నిర్వహనే లక్ష్యం...
## అదనపు ఎస్పీ రఘునందన్ రావ్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లా వ్యాప్తంగా 11 మున్సిపాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల భద్రత ఏర్పాట్లను చేసినట్లు అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ వివరించారు. సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు,ఎస్.హెచ్.ఓ లు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ డే రోజున ఎలాంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన అన్ని రకాల భద్రత చర్యలను తీసుకోవాలని, ప్రహరీ గోడ లేని పోలింగ్ కేంద్రాలను గుర్తించి, తాత్కాలిక ప్రహరీలను ఏర్పాటు చేసేలా చూడాలని అన్నారు,ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం, డబ్బుల, మరే ఇతరములు పంపిణీ చేసినా, ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు,సోషల్ మీడియాలో, ఇతర ప్రసార మాద్యమాలలో వ్యక్తులను గాని, రాజకీయ పార్టీలను గాని కించపరిచేలా తప్పుడు ప్రచారాలు చేసినా అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు.

## ప్రజలను మభ్యపెట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి ,సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, బిఆర్ఎస్ పార్టీతోనే పట్టణాల అభివృద్ధి సాధ్యమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని 20, 21 వార్డుల బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు,ఈ సందర్భంగా పట్టణ రజక సంఘం అధ్యక్షులు శివరాజ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ కండువా కప్పి వారికి ఘనంగా స్వాగతం పలికారు,అమలు కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని విమర్శించారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగారెడ్డి మున్సిపాలిటీపై సమీక్షా సమావేశం...



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు సంబంధించిన వార్డు ఇన్‌చార్జులు, క్లస్టర్ ఇన్‌చార్జులతో నిర్వహించిన సమీక్షా సమావేశం ఈ సమావేశంలో మున్సిపాలిటీకి సంబంధించిన రాజకీయ, సంస్థాగత పరిస్థితులపై సమగ్రంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు చింత ప్రభాకర్ సంగారెడ్డి జిల్లా సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, వార్డు స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఇన్‌చార్జ్ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపే విధంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు,ఈ కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి డాక్టర్ శ్రీహరి యాదవ్ నంగునూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డిపాల్గొన్నారు,వేదికపై క్లస్టర్ ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు,మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## భీమేశ్వర ఆలయంలో 13 రోజుల హుండీ లెక్కింపు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీ గా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో 13 రోజుల హుండీ లెక్కింపును గురువారం రోజున నిర్వహించారు. ఇట్టి లెక్కింపులో 1,72,76 ,469, ఒక కోటి 72 లక్షల 76 వేల 469 నగదు రూపాయలు, మిశ్రమ బంగారం, 75 గ్రాముల 300 మిల్లి గ్రాములు. మిశ్రమ వెండి, 06 కిలోల 800 గ్రాములు. ఇట్టి ఉండి లెక్కింపులో భీమేశ్వరాలయం కార్యనిర్వాహణాధికారి రమాదేవి, ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి, ఏఈఓ లు, పర్యవేక్షకులు, ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ సిబ్బంది మరియు హోంగార్డు సిబ్బంది భద్రత ఏర్పాట్లు చూశారు. మరియు ఆలయ సిబ్బందితో పాటు శివరామకృష్ణ భజన మండలి వారు హుండీ లెక్కింపులో పాల్గొన్నారు.

# ప్రభుత్వస్థల ఆక్రమణ కట్టడికి హై కోర్టు మద్దతు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 5 ఫిబ్రవరి 2026**నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని చట్టబద్ధత రిజిస్టరు నంబర్ 543 /2021 కలిగిన శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రజల బాగు కోరి వదిలిన స్థలాలను ఆక్రమణలకు గురి కాకుండా ఉండడానికి గాను గత 7 సంవత్సరములుగా ఎదురొడ్డి పోరాటం చేస్తున్న తరుణంలో, 30 కోట్ల విలువగల 1250 గజాల పార్కు స్థలం, 800 గజాల కమిటీహాల్ స్థలం, 600 గజాల సెప్టిక్ ట్యాంకు స్థలంలను ఆక్రమణ చేసి కట్టే కట్టడాలను కాలనీ అధ్యక్షుడు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి సహచర సభ్యులు కలసి కట్టుగా హైడ్రా అధికారులను కలసి వివరించగా అందుకు సంపూర్ణ మద్దతు ఇస్తూ జనావాసాలు లేని, పూర్తి కానీ అనధికార కట్టడాలను కట్టడి చేస్తూ తమ ఆధీనము లోకి తీసుకోవడం తెలిసిన విషయంమే. తత్ పర్యంతం అందుకు బిన్నంగా కాకమ్మ కథలు చెబుతూ తెలంగాణ రాష్ట్ర సర్వోత్తమ న్యాయ స్థానంను ప్రక్క దోవ పట్టించడానికి శత విధాల ప్రయత్నించినను న్యాయదీశులు రిట్ నంబర్ 29073 ప్రకారం హైడ్రా అధికారులు చేసిన చర్యలను సమర్ధిస్తూ యథావిధి పరిస్థితిని కొనసాగించాలని గురువారం రోజున ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. ప్రజలను మభ్య పెట్టడానికి పై పై మెరుగులు దిద్ది రంగులు వేసి కట్టడం పూర్తి అయినట్టు చూపుతూ అమ్మకం పెట్టడానికి తోడు ప్రజలను మభ్య పెట్టడానికి గాను బోకస్ వెల్ఫేర్ సంస్థలు ఏర్పాటు చేసి మోసగించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని అందుకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రజలు మోసపోకుండా బోకస్ వెల్ఫేర్ సంస్థల మాటలు కానీ, బోకస్ మధ్యవర్తులను కానీ నమ్మవద్దని శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి మరియు సభ్యులు ముక్త కంఠంతో స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ఉన్న సమయాన అప్పటి సభ్యులు కాస్త న్యాయబద్ధంగా లే ఔట్ లో చూపిన స్థలాలను ఆక్రమణలకు గురి కాకుండా చూడడం జరిగినది, ఎదుగుదలకు చిహ్నముగా కౌన్సిల్ ఏర్పడడం నాయకులు కాస్తా మునిసిపల్ ప్రజా ప్రతినిధులు కావడం వారికి అధికారులు తోడై, కంచె చేను మేసిన చెందాన కుమ్మక్కై గడ్డి మేసినట్లు స్థలాల కబ్జాలకు పాల్పడడం పరిపాటి అయినది.

## ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు సిద్ధం

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి5:**భద్రకాళి మాఢవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో భద్రకాళి మాడవీధుల నిర్మాణంలో ఇండ్లు కోల్పోతున్న కుటుంబాలతో డబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్,కుడా రెవెన్యూ,ఇతర శాఖల అధికారులతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇండ్లు కోల్పోతున్న వారు తమ అభిప్రాయాలను కలెక్టర్ కు తెలియజేశారు.ఇండ్లు కోల్పోతున్న తమకు మరొకచోట ఇండ్లు ఇవ్వాలని,కల్పించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రస్తుతం భద్రకాళి మాఢవీధుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, సహకరిస్తున్నందుకు కాలనీ వాసులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం తరపున ప్రయోజనాలను కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్,కుడా సిపిఓ అజిత్ రెడ్డి,హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి,గృహ నిర్మాణ శాఖ పిడి సిద్ధార్థ నాయక్,మైనింగ్ ఏడి రవిశంకర్,జిడబ్ల్యూఎంసి కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, జీడబ్ల్యూఎంసీ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్,ఇతర అధికారులతో పాటు మాజీ కార్పొరేటర్ బోడ డిన్న,ఇండ్ల నివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ 15వ వార్డ్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



**జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 5(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:జహీరాబాద్**/మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 15వ వార్డ్ బసవేశ్వర్ స్ట్రీట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పద్మజకి మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఎన్నికల ఇంచార్జీ దేవీ ప్రసాద్ పాల్గొన్నారు,ఈ సందర్భంగా మాణిక్ రావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు,ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీలు ఎక్కడ అని నిలదీయాలి. ప్రజలారా, కాంగ్రెసోళ్ల మాయమాటలు నమ్మి మళ్లీ మోసపోయి గోసపడొద్దుఅని సూచించారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,మున్నూరు నాగరాజు, కనుకుంట్ల శ్రీకాంత్ మరియు బి ఆర్ స్ పార్టీ కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## న్యాయవాదిని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి...

## సంగారెడ్డి జిల్లా కోర్ట్ ముందు రాస్తా రోకో



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ లో ప్రాక్టీస్ చేస్తున్న కుమారి స్వప్న న్యాయవాది పై దాడి చేసి ఆమెను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా కోర్ట్ ముందర రాస్తా రోకో చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి మహేష్, లేడీ రిప్రజెంటేటివ్ మంజుల రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఏ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులను ఆపాలంటే న్యాయవాదులకు రక్షణ చట్టం అవసరం కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు, అదేవిధంగా న్యాయవాది స్వప్న గారిని హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని, న్యాయవాది స్వప్న గారు ఫిర్యాదు చేసిన నిర్లక్షం వహించిన పోలీసుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు జాయింట్ సెక్రటరీ ఎన్. మల్లేశం, టి శ్రీనివాస్,కోశాధికారి జే శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు రాములు, మాణిక్ రెడ్డి, భాస్కర్, శుభాష్ చందర్, సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల గడ్డ పై కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు

### కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

### దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి లేదు



**హన్మకొండ జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి5:**గురువారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 12వ వార్డు కోడెల మౌనిష దిలీప్ మరియు 21వ వార్డు అభ్యర్థి సూదమల్ల రమేష్ గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతితో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందామన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని,ఒక ప్రణాళిక వ్యవస్థతో పరకాల పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్ నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ కి లేదని, దళితుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గత ప్రభుత్వంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చినారు అని, దళితులకు మూడెకరాల భూమి,దళిత ముఖ్యమంత్రి, దళితబంధు వంటి మోసపూరిత హామీలతో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు.పరకాల పట్టణం అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.సన్న బియ్యం పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఉచిత బస్ ప్రయాణం, ఇందిరమ్మ చీరల పంపిణీ,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# బిజెపి పార్టీ దళితుల వ్యతిరేక పార్టీ అని మరోసారి రుజువయింది

### జిల్లాఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశ్యపాగ ఇమ్మయ్య



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 5 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:**కేంద్ర బడ్జెట్లో దళితులకు,ప్రత్యేక ప్యాకేజీ కేటాయించకపోవడంతో, మరోసారి బిజెపి పార్టీ దళితుల వ్యతిరేక పార్టీ అని రుజువైంది, ఇసందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య, మాట్లాడుతు,

2026 ఒ 27 ఫిబ్రవరి 1 నాడు,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో దళితులకు ప్రత్యేక ప్యాకేజీ కేటాయించకపోవడాన్ని దళిత సంఘాలుగా మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం, వినతి పత్రాలు ఇచ్చినప్పటికిని, కేంద్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా దళితులను, ఈ బడ్జెట్లో చిన్న చూపు చూస్తుందని వారు అన్నారు, భూమి లేని నిరుపేదలకు భూమిని ఇచ్చి వారి భూమి సాగు కోసం కావలసిన బోర్లు కరెంటు సౌకర్యాలు కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ కేటాయించి, వారికి ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో దళితులకు వయోపరిమితో పాటు మెరిట్ సౌకర్యాన్ని కూడా తగ్గించి, వారికి అర్హులుగా ప్రకటించాలని కోరుకుంటున్నాం, అలాగే విదేశీ విద్య కోసం ప్యాకేజీని పెంచి దళితుల్లో ఉన్న వికలాంగులకు, దివ్యాంగులకు, కేంద్ర ప్రభుత్వ రిజర్వేషన్లు పెంచాలని వారు డిమాండ్ చేశారు, దళిత సంఘాల నాయకులు పొట్టిపల్లి మొగులయ్య, మాట్లాడుతు, దళితులలో ఉన్న ఒంటరి మహిళలకు కేంద్ర ప్రభుత్వం ప్రతినెల 10 వేల రూపాయలు పెన్షన్ రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద దళితులకు ఉచితంగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, దేశంలో పలు రాష్ట్రాల్లో దళితుల మీద జరుగుతున్న దాడులను అరికట్టడం కోసం, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,ఇకార్యక్రమం లో నక్క సూర్య కుమార్, అరిటిక్యాల శంకరయ్య, పొట్టిగాళ్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు......

# బాధిత కుటుంబానికి భీమా చెక్కు అందజేత

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 :** ఓమన్ దేశంలో మృతి చెందిన జిల్లాకు చెందిన బాధితుడి కుటుంబానికి భీమా చెక్కు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో బాధితుడి కుటుంబ సభ్యులకు భీమా చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలోని జన్నారం మండలం కవ్వాల్ నేతకానివాడకు చెందిన దుర్గం మల్లేష్ ఓమన్ దేశంలో మృతి చెందగా బాధితుడి భార్య దుర్గం గంగరాజు కు 23 లక్షల 19 వేల 647 రూపాయల భీమా చెక్కులు అందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఓ రైతుకు భారినష్టం

### పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు తగిలి భారీ ఎద్దు మృతి



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి,5(ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలోని పెద్దారెడ్డి పేట, గ్రామానికి చెందిన, గంతి లక్ష్మయ్య, అనే రైతుకు చెందిన, భారీ ఎద్దు,విద్యుత్ షాక్ తో మృతి చెందడంతో , ఆ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు, పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి, పెద్దారెడ్డి పేట కు చెందిన, గంతి లక్ష్మయ్య, అనే రైతు, గత కొన్ని సంవత్సరాలుగా, తమకున్న భూమిని వ్యవసాయం చేసుకుంటూ, జీవనం కొనసాగిస్తున్నాడు, రోజు లాగానే తమ ఎద్దులను తీసుకొని, మేత మేపేందుకు, పంట పొలాల వైపు వెళ్ళాడు, అంతలో తమ పాడిఎద్లు మేత మేస్తుండగా, అకస్మాత్తుగా అక్కడ పొలంలో ఉన్న, ట్రాన్స్ఫార్మర్ వద్దకు, తమ ఎద్దు మేత కోసం వెళ్లడంతో, ఒక్కసారి అక్కడ విద్యుత్ షాక్ తగలడంతో, తమ మూగజీవి అక్కడికక్కడే ప్రాణాలు విడిచిపెట్టింది, ఇ విషయం తెలుసుకున్న రైతు కుటుంబం, కన్నీరు మున్నీరు అయ్యారు, ఈ కుటుంబం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, గ్రామస్తులు తెలిపారు, ఇది ముమ్మాటికీ, విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే, ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, గ్రామస్తులు తెలియజేశారు, ప్రతి ఒక్క ట్రాన్స్ఫార్మర్ చుట్టూ, కంచె ఏర్పాటు చేయవలసిన విద్యుత్ అధికారులు, తమ గ్రామంలో ఉన్న ఏ ఒక్క ట్రాన్స్ఫార్మర్ కు, కంచె వేయకపోవడంతోనే, ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, కావున ఇలాంటి ప్రమాదాలకు, పూర్తి బాధ్యత, విద్యుత్ అధికారులే బాధ్యత వహించి, నష్టపోయిన రైతుకు, తగిన నష్టపరిహారం అందించేలా చూడాలని, కోరారు, లేని ఎడల, విద్యుత్ అధికారులను, తమ గ్రామంలో అడుగుపెట్టనివ్వమని, గ్రామస్తులు అన్నారు, కావున విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి, నష్టపోయిన రైతుకు ఆర్థిక సహాయం అందించి, ఆదుకోవాలన్నారు, లేనియెడల రైతులమంతా ఏకమై, విద్యుత్ అధికారులను నిర్బంధిస్తామని, గ్రామస్తులు ఆగ్రహానికి గురయ్యారు, ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు, అప్రమత్తమై, ప్రతి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ, కంచవేసి, విలువైన ప్రాణాలను కాపాడాలని, గ్రామస్తులు కోరుతున్నారు

## వేములవాడలో బిజెపి టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య విస్తృత ప్రచారం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గురువారం రోజున వేములవాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 24 వ వార్డు బిజెపి అభ్యర్థి, వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ వార్డులో పలు కాలనీలలో బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ వార్డులోని మౌలిక వసతుల కల్పనే తన ప్రధాన లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా వార్డులో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా తయారయ్యాయని, తాను గెలిచిన వెంటనే రహదారుల నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. గతంలో లయన్స్ క్లబ్ వంటి సేవా సంస్థ ద్వారా ప్రజలకు చేరువయ్యానని, ఇప్పుడు వార్డు సేవకుడిగా మీ ఇంటి కొడుకుల పనిచేసే అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్తూ, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుడు విజయ్ ని గెలిపించండి.

### తెలంగాణ ఉద్యమంలో అనేక అక్రమ కేసులు ఎదుర్కొన్న విజయ్. గడపగడపకు గులాబీ జెండా ప్రచారంలో చల్మెడ.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** గడప గడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున వేములవాడ మున్సిపల్ పరిధిలోని 12వ అవార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన నిమ్మశెట్టి విజయ్ కు మద్దతుగా వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో నిమ్మశెట్టి విజయ్ కీలకపాత్ర పోషించి ఎన్నో అక్రమ కేసులు ఎదుర్కొని చివరకు జైలు జీవితం గడిపిన గొప్ప వ్యక్తి నిమ్మశెట్టి విజయ్ అని, తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ఎన్నో విజయాలను మన విజయ్ మీకు అందించారని గుర్తు చేశారు. 6 గ్యారంటీల అమలుకు, ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అభ్యర్థుల మాయలు, మోసాలను తిప్పి కొట్టడం మీ ఓటుతోనే సాధ్యమవుతుందని చల్మెడ పేర్కొన్నారు. 12వ వార్డులో అడుగడుగున చల్మెడ నిబ ప్రజలు మద్దతు పలుకుతూ కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి నిమ్మశెట్టి విజయం గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు.

## ఈ నెల 6,7 తేదీలలో సి.ఎం. కప్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

### జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 :**సి.ఎం.కప్ 2025 పోటీలలో భాగంగా ఈ నెల 6,7 తేదీలలో జిల్లాలో నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో మినీ క్రీడా మైదానం,బెల్లంపల్లి నియోజకవర్గంలో ప్రధానమంత్రి శ్రీ టి.జి.ఆర్.జె.సి. తాళ్లగురజాల లో ఈ నెల 6వ తేదీన, మంచిర్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో ఈ నెల 7వ తేదీన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఖో ఖో, కబడ్డీ,వాలీబాల్,అథ్లెటిక్స్, ఫుట్ బాల్, యోగా,చెస్,బ్యాడ్మింటన్, క్యారమ్స్, కరాటే ఆటలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, మండల స్థాయిలో ఎంపిక కాబడిన క్రీడాకారులు తమ నమోదు స్లిప్, నిజ ఆధార్ కార్డుతో సకాలంలో హాజరుకావాలని,ఆలస్యంగా వచ్చిన క్రీడాకారులకు అనుమతి ఉండదని తెలిపారు.

## మీ బిడ్డగా మీ కష్టసుఖాలలో మీకు తోడుగా ఉంటున్న.

### నాంపల్లి పరిధిలోని 5,6 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి. నాంపల్లి లో కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సంగతులు ఉన్నప్పుడే మీ వద్దకు వచ్చే నాయకుడిని కాదని, ఎన్నికలు ఉన్న, లేకున్నా ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటూ, మీ కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నట్లు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.
గురువారం రోజున నాంపల్లిలో నిర్వహించిన కార్నర్ మీటింగ్లో ప్రభుత్వ విప్ పాల్గొని 5,6 వార్డులలో





కాంగ్రెస్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న బొజ్జ భారతి, కాసా శ్రీనివాసులను వారి మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాంపల్లి గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా న్యాయవాది హత్యకు నిరసనగా కోర్టు విధుల బహిష్కరణ.

### నిందితులను కఠినంగా శిక్షించాలి. వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం.

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవాది స్వప్నను తన సోదరుడే హత్య చేయడం దారుణమని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. గురువారం రోజున హత్యకు నిరసనగా వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు



నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు గుడిసె సదానంద మాట్లాడుతూ న్యాయవాదిగా స్వప్న ప్రాక్టీస్ చేస్తూ ఎదుగుతున్న సమయంలో ఇలాంటి సంఘటన జరగడం దారుణమని, నిందితులను కఠినంగా శిక్షించి వారి తరఫున ఏ న్యాయవాది వకాలతు చేయవద్దని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, మహిళా రిప్రజెంటివ్ జక్కుల పద్మ, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం నా బాధ్యత



**సనత్ నగర్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్) ఫిబ్రవరి 5** ప్రజల అవసరాలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం నా బాధ్యత అని. మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్. అన్నారు. గురువారం సనత్ నగర్ డివిజన్ లో పర్యటించి 56.40 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించారు. ముందుగా భగత్ సింగ్ పార్క్ లో 4.90 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్క్ లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ~~ లో 20.50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న జజ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. అక్కడి నుండి లింగయ్య నగర్ లోని గౌతమ్ స్కూల్ వద్దకు చేరుకొని అక్కడ 14.20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న జజ రోడ్డు పనులను ప్రారంభించారు. చివరగా అశోక కాలనీలోని పార్క్ వద్ద 16.80 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. 2014 తర్వాతనే సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో వందలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి అభివృద్ధి పూర్తి చేయడం జరిగిందని, దీర్ఘకాలిక సమస్యలు అనేకం పరిష్కరించినట్లు తెలిపారు. కాలనీలు, బస్తీలు అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలను ఒకే విధంగా అభివృద్ధి చేసిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా అన్ని రోడ్లను అభివృద్ధి చేశామని, అవసరమైన ప్రాంతాల్లో నూతన



డ్రైనేజీ, వాటర్ లైన్ ల ఏర్పాటు, మరికొన్ని చోట్ల పైప్ లైన్ ల పునరుద్ధరణ వంటి అనేక పనులు చేసినట్లు వివరించారు. నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి లో ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో తాను పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, అమీర్ పేట DC సుజాత, ఇజు రమేష్, AE జమీర్, వాటర్ వర్క్స్ మేనేజర్ హిందూజా, ఎలెక్ట్రికల్ DE సుధాకర్, హార్టికల్చర్ అధికారి సిద్దు, టౌన్ ప్లానింగ్ ~~ రమేష్, శానిటేషన్ ఇజు వెంకటేష్, బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, ఖలీల్, కరుణాకర్ రెడ్డి, రాజేష్ ముదిరాజ్, కొలన్ భూపాల్ రెడ్డి, పీయూష్ గుప్తా, బాలరాజ్, జమీర్, పురుషోత్తం, ఇబ్రహీం, సమి ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఒమన్ రాయబారితో ఏ.పీ. జితేందర్ రెడ్డి భేటీ..
## తెలంగాణలో పెట్టుబడులు, ఉపాధి, క్రీడా సహకారంపై కీలక చర్చలు.




ఫిబ్రవరి-5, న్యూఢిల్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి (మాజీ ఎంపీ) ఏ.పీ. జితేందర్ రెడ్డి న్యూఢిల్లీలో ఒమన్ రాయబారి ఇస్సా సలేహ్ అల్ షిబానీతో ఇవాళ భేటీ అయ్యారు. న్యూఢిల్లీలోని ఒమన్ రాయబార కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం.. తెలంగాణ, ఒమన్ మధ్య సంబంధాలను కొత్త పుంతలు తొక్కించే దిశగా సాగింది.

ఈ భేటీ ముఖ్యంశాలు:

తెలంగాణలోని పెట్టుబడి అనుకూలమైన విధానాలను జితేందర్ రెడ్డి వివరించారు. ముఖ్యంగా ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఒమన్ పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రాయబారి దృష్టికి తీసుకెళ్లారు.

తెలంగాణ నుంచి గ్రానైట్, వ్యవసాయ ఉత్పత్తులు, ఇంజనీరింగ్ వస్తువులను ఒమన్‌కు ఎగుమతి చేయడంపై సానుకూల చర్చలు జరిగాయి.

తెలంగాణ, ఒమన్ మధ్య సాంస్కృతిక సంబంధాలను పెంచేందుకు.. తెలంగాణ, ఒమన్ జట్ల మధ్య స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్ నిర్వహించాలని.. ఏ.పీ.జితేందర్ రెడ్డి ప్రతిపాదించారు. దీనికి రాయబారి ఇస్సా సలేహ్ అల్ షిబానీ సానుకూలంగా స్పందించారు.

ఒమన్‌లో నివసిస్తున్న తెలంగాణ వలస కార్మికుల సంక్షేమంపై ప్రత్యేకంగా చర్చించారు.

తెలంగాణ పారిశ్రామిక వృద్ధిని అభినందించిన ఇస్సా సలేహ్ అల్ షిబానీ.. త్వరలోనే ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాలతో తదుపరి చర్చలు జరుపుతామని చెప్పారు.

ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం. ఒమన్ వంటి దేశాలతో దీర్ఘకాలిక భాగస్వామ్యం ఏర్పడటం వల్ల.. ఇరుపక్షాలకు ఆర్థికంగా, సాంస్కృతికగా గొప్ప ప్రయోజనం చేకూరుతుంది" అని వ్యాఖ్యానించారు.

# భూసేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 :** జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురయ్యే భూముల సేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు తో కలిసి భూసేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో గల దేవులవాడ,అర్జునగుట్ట, రావులపల్లి,రాపనపల్లి గ్రామాల భూములు ప్రభావితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో భూసేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించడంలో భాగంగా భూసేకరణ సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల ప్రక్రియ వేగవంతం చేయాలి
### జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 :** జిల్లాలో చదువుతున్న షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లాలో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న అర్హులైన షెడ్యూల్డ్ కలముల విద్యార్థులకు అందించే ఉపకార వేతనాల నమోదు వేగవంతం చేసి 100 శాతం ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసే విధంగా వసతి గృహాల సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువపత్రాలను మీ సేవా కేంద్రాలలో నమోదు వేగవంతం చేసి 2 రోజులలో తహసిల్దార్ కార్యాలయాలలో జారీ చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల పేరిట బ్యాంకు ఖాతాలను తెరిపించాలని, విద్యార్థుల ఆధార్ కార్డులను బయోమెట్రిక్ అప్ డేట్ చేపించి బ్యాంకు ఖాతాలకు మొబైల్ నెంబర్ తో అనుసంధానం చేపించాలని తెలిపారు. వివరాల నమోదు ప్రక్రియ 3 రోజులలో 100 శాతం పూర్తి చేసే విధంగా సంక్షేమ అధికారులు కృషి చేయాలని తెలిపారు. వసతి గృహాలలో పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని,వార్షిక పరీక్షలకు హాజరయ్యే 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతో పాటు సకాలంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు ప్రశాంత్,ధర్మానంద్ గౌడ్, షెడ్యూల్డ్ కులాల వసతి గృహ సంక్షేమ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి
## లక్షెట్టిపేట ప్రజలకు విజ్ఞప్తి
## కాంగ్రెస్ నాయకులు కొక్కిరాల సత్యపాల్ రావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట సమగ్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ నాయకుడుకొక్కిరాల సత్యపాల్ రావు లక్షెట్టిపేట ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం పట్టణంలోని ఇటిక్యాల చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలపించాలన్నారు. ఇప్పటికే లక్షెట్టిపేట ఎంతో అభివృద్ధి చేశామని, వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే లక్షెట్టిపేట అభివృద్ధి సాధ్యమన్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ లక్షెట్టిపేటకు చేసిందేమి లేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెల్లా నాగభూషణం,గోళ్ళ కాంతయ్య, దొంత నర్సయ్య,తొగరు రాజు, మెట్పల్లి సత్యం,కండె మొగిలి,చెల్ల చెందు,లక్ష్మణ్,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 48 గంటల నిబంధన తూచా తప్పకుండా పాటించాలి
## జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 05 :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనున్న నేపథ్యంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు 48 గంటల నిబంధన ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ముగిసే 48 గంటల ముందు ప్రచారాన్ని నిలిపివేయాలని, సభలు, సమావేశాలు,ర్యాలీలు, మీడియా, ప్రసార సాధనాల ద్వారా ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలను కొనసాగించకూడదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి తెలంగాణ మున్సిపాలిటీ యాక్ట్ 2019 చట్టంలోని సెక్షన్ 209 ప్రకారం శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకూడదని తెలిపారు.రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, మీడియా యాజమాన్యాలు 48 గంటల నిబంధనను ఖచ్చితంగా పాటించాలని,స్వేచ్ఛాయుత, పారదర్శకమైన ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని తెలిపారు.

# వార్ వన్ సైడ్ అంటున్న కొమరగిరి సత్యవతి సుమన్
## మూడవ డివిజన్ నాయుడుపేట ఇంటింటి ప్రచారంలో సత్యవతి సుమన్



**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 05 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల మూడో డివిజన్ నాయుడుపేట గ్రామంలో సిపిఐ పార్టీ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థిని కొమరగిరి సత్యవతి సుమన్ విజయాన్ని కాంక్షిస్తూ గ్రామంలో కార్యకర్తలు నాయకులు కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సత్యవతి సుమన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేశానని కానీ ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తికి పార్టీ టికెట్ ఇచ్చారని అందుకే నాయుడుపేట గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు ఇండిపెండెంట్ అభ్యర్థినిగా పోటీ చేస్తున్నానని తన గుర్తు గ్యాస్ పొయ్యి గుర్తుపై ఓటేసి నన్ను గెలిపించాలని కోరారు నాయుడుపేట గ్రామంలో నన్ను గెలిపించి ప్రజా పరిపాలన కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా మల్లయ్య సిపిఐ నాయకులు రావుల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజమైన పార్టీ కార్యకర్తకు టికెట్ ఇవ్వలేదు కాబట్టి గతంలో పార్టీ కోసం పనిచేసిన సత్యవతి సమన్ ఇండిపెండెంట్ అభ్యర్థినిగా నిలబెట్టామని నాయుడుపేట మూడో డివిజన్ కార్యకర్తలు అభిమానులు స్నేహితులు బంధువులు అందరూ గ్యాస్ పోయి గుర్తుపై మీద ఓటు వేసి గెలిపించాలని అన్నారు సత్యవతి సుమన్ కు సిపిఐ మద్దతు తెలిపిందని సిపిఐ గ్రామ నాయకులు రావుల శ్రీనివాస్ తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూదగాని జగదీష్ షేక్ మదర్ సాహెబ్ లక్ష్మీనారాయణ అంకతి దామోదర్ యాట సతీష్ దావా శ్రీను అరవపల్లి రవి షేక్ సాజిత దావా సుజాత సిద్ధంశెట్టి సంధ్య సిపిఐ నాయకులు రావుల శ్రీనివాస్ పసుపులేటి శీను పసుపులేటి లక్ష్మయ్య రావుల విజయలక్ష్మి పసుపులేటి అంజిబాబు కార్యకర్తలు అభిమానులు బంధువులు స్నేహితులు మహిళలు భారీ ఎత్తున హాజరయ్యారు



Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com